## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:16 | గురువారం అక్టోబర్ 01,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00



## ఈసారి సిరిసిల్లపై గురి పెడదాం

# సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దాం

- గజ్వేల్ గడీని కూల్చాం.. సిరిసిల్లను కూల్చుతాం
- కేటీఆర్‌కు కాంగ్రెస్ గురించి ఏం తెలుసు?
- బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల ఉరిసిల్లగా మారింది
- సిరిసిల్ల సమస్యల వలయంగా మారింది
- ప్రజల ఓట్లను పచ్చనోట్లుగా మార్చుకున్నారంటూ విమర్శ
- గల్ఫ్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపణ

పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ అన్నట్లుగా.. కేటీఆర్ కు ఏం తెలుసు కాంగ్రెస్ పార్టీ గురించి, రేవంత్ గురించి అని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 సెప్టెంబర్ 30న సిరిసిల్ల బహిరంగ సభలో మాట్లాడిన సీఎం.. కాంగ్రెస్ గురించి, రేవంత్ గురించి ఫామ్ హౌస్ లో పడుకున్న మీ తండ్రి కేసీఆర్ గురించి అడుగమని సలహా ఇచ్చారు.
ఈ సందర్భంగా సిరిసిల్ల గడ్డమీద గురిపెడదామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు రేవంత్. ఈసారి సిరిసిల్ల గడీని కూల్చేస్తామని హెచ్చరించారు.

ఆనాడు గజ్వేల్ గడీని నేలమట్టం చేస్తామని చెప్పినం.. చేసి చూపించాం.. ఈ సారి సిరిసిల్ల గడీని కూల్చేస్తామని చెప్పారు.
ధైర్యం, దైవం కలగలిసిన ప్రాంతం సిరిసిల్ల అని అన్నారు సీఎం రేవంత్. సిరసాల అనే పేరు నుంచి సిరిసిల్ల వచ్చిందని.. సిరసాల అంటే సిరులకు నిలయమని అన్నారు. అలాంటిది పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిరిసిల్ల ఉరిసిల్లగా మారిందన్నారు.
సిరిసిల్ల ప్రజలు వేసిన ఓట్లను పచ్చనోట్లుగా మార్చుకుని కేటీఆర్ కోట్లు సంపాదించాడని అన్నారు సీఎం రేవంత్. సిరిసిల్లను సమస్యల వలయంగా కేటీఆర్ మార్చారని విమర్శించారు. వలసపోయిన గల్ఫ్ కార్మికులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని అన్నారు.



2 లో

## ప్రభుత్వానికి మంచి పేరు.. చెడ్డపేరు ఉద్యోగుల వల్లే

- ఉద్యోగులే ప్రభుత్వానికి ప్రతినిధులు
- ప్రజలను కుటుంబు సభ్యుల్లా చూడాలి
- సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చూడాలి
- 10.5 లక్షల మంది ఉద్యోగులు.. 4 కోట్ల ప్రజలకు సేవలు
- నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వానికే చెడ్డపేరు
- పేదల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ వేదిక కావాలి

## మహిళల కోసం భవిష్యత్తులో ఏపీ బస్సులు కొంటాం: చంద్రబాబు

- 26,401 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ
- ఇప్పటివరకు 60 వేల మందికి పట్టాలు
- పట్టాల విలువ సుమారు రూ.52 వేల కోట్లు
- పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం

విజయవాడ: ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ లో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది. ఇవాళ 26,401 మందికి ఇళ్ల పట్టాలు అందిస్తున్నాం. గత వైకాపా పాలనలో ధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం. కొందరు నేతలు మీ భవిష్యత్తుతో ఆటలాడుకున్నారు. గత ప్రభుత్వం భూ సర్వే పేరుతో ప్రతి ఊరిలో వివాదాలు సృష్టించింది. మీ ఆస్తులపై, పాస్‌బుక్‌లపై వారి బొమ్మలు వేసుకున్నారు. మేం మాత్రం ప్రభుత్వ రాజముద్రతో పాస్‌బుక్‌లు, పట్టాలు ఇస్తున్నాం. వైకాపా పాలనకు, కూటమి ప్రభుత్వ పాలనకు తేడా గమనించాలి. మొన్న విశాఖలో, నిన్న మంగళగిరిలో నేడు విజయవాడలో పేదలకు పట్టాలు ఇవ్వడం జీవితంలో మర్చిపోలేను. మొత్తం 60 వేల మందికి పట్టాలు ఇచ్చాం. దీని విలువ సుమారు రూ.52 వేల కోట్లు. ఇవాళ పేదల ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరుగుతోంది. పేదల చిరకాల వాంఛ నెరవేర్చాం. వారు ఆనందంగా ఉండటమే నిజమైన అభివృద్ధి. ఈ ఆస్తిని అమ్ముకోవద్దు, భవిష్యత్తు కోసం ఉంచుకోండి. 108 ఏళ్ల నుంచి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపిస్తున్నాం. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే మూడు పార్టీలు కలిశాయి. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. మహిళల కోసం భవిష్యత్తులో ఏపీ బస్సులు కొంటాం" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల మనోహర్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






## మందుబాబులకు బ్యాడ్ న్యూస్.. మద్యం దుకాణాలు బంద్.. ఆ రోజు పూర్తిగా క్లోజ్..

మందుబాబులకు బ్యాడ్ న్యూస్. హైదరాబాద్‌లో మద్యం దుకాణాలన్నీ అక్టోబర్ 2వ తేదీన బంద్ కానున్నాయి. గాంధీ జయంతిని పురస్కరించుకుని మద్యం షాపులను మూసివేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, బార్లు, పబ్‌లు, క్లబ్‌లకు ఈ ఆదేశాలు వర్తింపచేస్తాయని ప్రకటించారు.

2 లో



## ఎయిర్‌పోర్టులో అనుమానంగా కనిపించిన ప్రయాణికుడు.. ఆపి చెక్ చేయగా..

శంషాబాద్ ఎయిర్‌పోర్టులో మరోసారి భారీ స్థాయిలో మత్తుపదార్థాలు పట్టుబడ్డాయి. విదేశాల నుంచి హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి ఏకంగా రూ.24.5 కోట్ల విలువైన 4.9 కేజీల కొకైన్‌ను సీజ్ చేశారు డీఆర్ఐ అధికారులు. సదరు ప్రయాణికుడిని

## పేషెంట్లుగా వెళ్లిన పోలీసులు...

# నకిలీ డాక్టర్లకు బిగ్ షాక్!



- పట్టుబడిన శ్యాంసుందర్
- ఆకస్మిక తనిఖీలతో ఐదుగురు నకిలీ వైద్యుల అరెస్ట్
- మల్లాపూర్‌లో ముగ్గురు, రాంగోపాల్‌పేట, మేడిపల్లిలో ఒకరి చొప్పున

2లో..

హైదరాబాద్:
ఐదుగురు నకిలీ వైద్యులు మంగళవారం పోలీసులకు పట్టుబడ్డారు. మల్లాపూర్ పరిధిలో ముగ్గురు, రాంగోపాల్‌పేట, మేడిపల్లిలో ఒకరి చొప్పున పోలీసులు అరెస్టు చేశారు. ఎలాంటి వైద్య విద్యార్హతలు, రిజిస్ట్రేషన్, అనుమతులు లేకుండా సేవలు అందిస్తున్న నకిలీ వైద్యుల వద్దకు పోలీసులు రోగుల రూపంలో వెళ్లారు. వైద్యవిధానాన్ని పరిశీలించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.




2లో..

## ఈసీపై ఐక్య పోరాటం

# ఇండియా కూటమి

- అక్టోబర్ 2--8 దేశవ్యాప్త పాదయాత్ర
- 6న ఈసీ కార్యాలయానికి ర్యాలీ
- బ్యాలెట్ పేపర్లకు ఖర్గే డిమాండ్
- సీఈసీ రాజీనామాకు రాహుల్ డిమాండ్
- ఆందోళన తీవ్రతరం చేస్తాం: రాహుల్

కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నిరసనలు, మార్చ్ చేపట్టాలని 'ఇండియా కూటమి' నేతలు నిర్ణయించారు. బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అక్టోబర్ 2నుంచి 8వరకు వారం రోజుల పాటు 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అనే నినాదంతో పాదయాత్ర చేపట్టనున్నట్టు ప్రకటించారు. అక్టోబర్ 6న ఈసీ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి నిరసన తెలియజేస్తామన్నారు. అక్టోబర్ రెండో వారంలో రాష్ట్రపతిని కలిసేందుకు అపాయింట్‌మెంట్ కోరనున్నట్లు వెల్లడించారు.

## ట్రంప్‌తో మోదీ ఫోన్ సంభాషణ

- వాణిజ్యం, రక్షణపై చర్చలు
- ఇంధనం, టెక్నాలజీపై సమీక్ష
- ద్వైపాక్షిక సహకారంపై చర్చ
- ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోదీ ఫోన్‌లో సంభాషించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతలతో పాటు ఆయా రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించుకున్నట్లు ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా రెండు దేశాలు సన్నిహిత సంబంధాలను కొనసాగించేందుకు అంగీకరించినట్లు పేర్కొన్నారు.ప్రపంచ శాంతి, భద్రత పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలతోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపైనా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నట్లు తెలిపారు.

## మానవ నమ్మకాలే

# సైబర్ నేరగాళ్ల ఆయుధం

- సైబర్ నష్టాల్లో 60% ఇన్వెస్ట్‌మెంట్ మోసాలే
- నమ్మించి.. మోసగించి.. ఖాతాలు ఖాళీ
- విదేశాల నుంచి కాల్‌సెంటర్లతో సైబర్ ముఠాలు
- అప్రమత్తతే అతిపెద్ద రక్షణ
- రెండేళ్లలో రూ.455 కోట్ల సొమ్ము రికవరీ
- ఏఐపై అతిగా ఆధారపడొద్దు: నిపుణుల హెచ్చరిక
- డీప్‌ఫేక్‌లకు ప్రత్యేక చట్టం అవసరం
- ఫోన్ నంబర్ షేర్ చేయొద్దు: సైబర్ నిపుణులు



సైబర్ నేరాలు ఇక కేవలం సాంకేతిక పరిజ్ఞానాల మధ్య పోరాటం కాదని, అవి మానవ నమ్మకం, ఆలోచనా సరళి, మన ప్రవర్తనను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడిగా మారాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, తెలంగాణ పోలీసు శాఖల భాగస్వామ్యంతో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి మానవ నమ్మకాలు ఎలా ప్రభావితం చేస్తాయనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు.

ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర హోం శాఖ ముఖ్య కార్యదర్శి, టీజీసీఎస్బీ డైరెక్టర్ శిఖా గోయల్ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. తెలంగాణలో నమోదవుతున్న సైబర్ నేరాల ఆర్థిక నష్టాల్లో దాదాపు 60 శాతం నష్టాలు స్టాక్ మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వల్లే జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు.

మిగతాద్ది 2 లో

## ఉల్లి పండించే ప్రాంతంలోనే కిలో 90 రూపాయలు..




ఉల్లిగడ్డను కోస్తేనే కాదు.. తలచుకుంటేనే కన్నీళ్లు వచ్చేలా ఉంది . ధరలు భారీగా పెరుగుతుండటంతో సామాన్యుడి కూరల్లో ఉల్లిపాయలు కనిపించని పరిస్థితి. నిన్న మొన్నటి దాక కేజీ ఉల్లిగడ్డ 40, 70 రూపాయల దగ్గర ఉండగా.. ఇప్పుడు ఏకంగా సెంచరీకి చేరువకావడం షాకింగ్ న్యూస్.
దేశ వ్యాప్తంగా ఉల్లి ధరలు పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే అంశమైతే.. ఉల్లి పండించే ప్రాంతాల్లో కూడా కేజీ 90 రూపాయలకు చేరువ కావడం కళ్లల్లో నీళ్లు వచ్చే అంశమే. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో దేశ వ్యాప్తంగా ఆనియన్ ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే నవంబర్ లో కొత్త పంట వచ్చే వరకు 90 రూపాయలకు కేజీ అయ్యే ఛాన్సెస్ ఉన్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్రలో ఉల్లిపాయలు బాగా పండిస్తారు. అలాంటిది ఛత్రపతి శంభాజీ నగర్ లో ఉల్లిగడ్డల ధరలు చుక్కలు చూపించడం ఆందోళనకరమైన విషయం.




## దేశంలో మొట్టమొదటిసారి.. మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డిపై బినామీ యాక్ట్ కింద కేసు నమోదు

2లో..

## ఈసీపై ఐక్య పోరాటం

# ఇండియా కూటమి

మొదటిపేజీ తరువాయి

కేంద్ర దర్యాప్తు సంస్థలను, ఎన్నికల సంఘాన్ని భాజపా నేతలు ఏ రకంగా స్వాధీనం చేసుకుంటున్నారో రాష్ట్రపతికి వివరించనున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్రం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'ఎన్నికల్లో జరుగుతున్న అక్రమాలపై మేమంతా (ఇండియా కూటమి నేతలు) ఐక్యంగా పోరాడతాం. అధికారం కోసం మోదీ, అమిత్ షా ఈసీని ఓ రబ్బర్ స్టాంపులా వినియోగిస్తున్నారు. ఓటర్ జాబితాలో అవకతవకలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో చూపించినా ఈసీ పట్టించుకోలేదు. ఈవీఎంల పనితీరుపై ఎంతో కాలంగా సమాధానం కోరుతున్నా స్పందించ లేదు. ఇకపై ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్లు తీసుకురావాలి. సర్ ప్రక్రియకు ముందున్న ఓటర్ల జాబితానే ఎన్నికల సమయంలో పరిగణలోకి తీసుకోవాలి' అని డిమాండ్ చేశారు.

**వారికి తగిన శిక్ష పడాల్సిందే: రాహుల్ గాంధీ**

తమ స్వలాభం కోసం దేశంలోని ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి తగిన శిక్ష పడాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. 'వారు ఎంత పెద్దవారైనా తప్పు చేస్తే శిక్ష అనుభవించాల్సిందే. భారత ప్రజాస్వామ్యం ఈ దేశంలోని ప్రతి ఒక్కరి కన్నా ఎంతో గొప్పది. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని మేం చెప్పే మాటలు నిజమేనని ఇప్పుడు ప్రజలకు కూడా తెలిసింది. ఈ ప్రభుత్వ అవినీతిని వారే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన తప్పు ఒప్పుకొని, పదవికి రాజీనామా చేయాలి. ఆయన పదవి నుంచి వైదొలగకపోతే ఆందోళన మరింత తీవ్రతరం చేస్తాం' అని రాహుల్ గాంధీ హెచ్చరించారు. బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సైతం జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు గుప్పించారు. ఇండియా కూటమి సమావేశంలో విపక్ష పార్టీలకు చెందిన పలువురు అగ్రనేతలు పాల్గొన్నారు.

# మానవ నమ్మకాలే సైబర్ నేరగాళ్ల ఆయుధం

మొదటిపేజీ తరువాయి

బాధితుల ప్రవర్తనను అధ్యయనం చేస్తూ వారిలో నమ్మకం కలిగించి డబ్బులు బదిలీ చేసేలా వియత్నాం, మయన్మార్, కాంబోడియా వంటి విదేశాల నుంచి ఈ సైబర్ ముఠాలు కాల్ సెంటర్ల ద్వారా నెట్‌వర్క్ నడుపుతున్నాయని స్పష్టం చేశారు. అయితే, అప్రమత్తతే అతిపెద్ద రక్షణ అని, గత రెండేళ్లలో తెలంగాణ పోలీసు శాఖ రూ.455 కోట్ల బాధితుల సొమ్మును రికవరీ చేయగలిగిందని తెలిపారు. 'ఏమీ తెలియదనే అమాయకత్వం మిమ్మల్ని కాపాడదు. ఆలోచించి, అన్ని అంశాలు సరిచూసుకున్నాకే ముందడుగు వేయాలి' అని సూచించారు.

సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది, సైబర్ లా నిపుణులు పవన్ దుగ్గల్ మాట్లాడుతూ.. కృత్రిమ మేధపై అతిగా ఆధారపడటం మానవ మేధస్సును క్షీణింపజేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ చిన్న విషయానికి ఏఐని సంప్రదించి మానవ ఆలోచనా శక్తిని తగ్గించుకోకూడదని హెచ్చరించారు. ఏఐ డీప్‌ఫేక్‌ల నిరోధానికి దేశంలో తక్షణమే ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు 'కోర్టుల్లో ఏఐ వినియోగంపై డ్రాఫ్ట్ నిబంధనలు - 2026' రూపొందించిందని గుర్తుచేశారు.

డీఎస్‌సీఐ అడ్వైజర్ ఎయిర్ వైస్ మార్షల్ దేవేష్ వత్స మాట్లాడుతూ.. రామాయణంలోని లక్ష్మణ రేఖయే ప్రపంచంలో మొదటి ఫైర్‌వాల్ అని వ్యాఖ్యానించారు. సైబర్ నిపుణులు జితేన్ జైన్ మాట్లాడుతూ.. ఫోన్ నంబర్లను షాపింగ్ మాల్స్‌లో ఇవ్వొద్దని, ఇది సోషల్ ఇంజినీరింగ్ దాడులకు మార్గం సుగమం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ అవగాహన వీడియోలు, పోస్టర్లను ఆవిష్కరించారు. 2.95 లక్షల మంది పెన్షనర్లు, మూడు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు వీటి ద్వారా అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మందుబాబులకు బ్యాడ్ న్యూస్..

## మద్యం దుకాణాలు బంద్.. ఆ రోజు పూర్తిగా క్లోజ్..

మొదటిపేజీ తరువాయి

ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని నగర పరిధిలోని పోలీస్ కమిషనర్లకు జీహెచ్‌ఎంసీ సూచించింది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి షాపులు తెరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. గాంధీ జయంతి సందర్భంగా ప్రతీ ఏడాది అక్టోబర్ 2న మద్యం దుకాణాలు బంద్ అవుతాయి. ఈ సారి కూడా అదే రూల్ పాటించాలని జీహెచ్‌ఎంసీ కోరింది. మద్యం దుకాణాలు డ్రై డేగా పాటించాలని జీహెచ్‌ఎంసీ ఆదేశాలు జారీ చేసింది. గాంధీజీ అహింసా సిద్ధాంతాలు, ఆయనను గౌరవిస్తూ మద్యం దుకాణాలు మూసివేయాలని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం మేరకు నగరవ్యాప్తంగా మద్యం అమ్మకాలు అక్టోబర్ 2వ తేదీన బంద్ కానున్నాయి. ఈ మార్గదర్శకాలను వ్యాపారులు, ప్రజలు పాటించాలని అధికారులు కోరారు. ఎవరైనా నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే చట్టప్రకారం చర్లయు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు,వ్యాపారులు దీనికి సహకరించాలని కోరారు. అక్టోబర్ 2వ తేదీ వేకువజామున నుంచి అర్ధరాత్రి వరకు మద్యం షాపులు బంద్ అవుతాయి. తిరిగి అక్టోబర్ 3న ఉదయం తెరుచుకుంటాయి.

వైన్ షాపులు, బార్లు, రెస్టారెంట్లలోని మద్యం సరఫరా, పబ్‌లు, స్టార్ హోటళ్లలో మద్యం సర్వ్ చేయడం, క్లబ్‌లకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని జీహెచ్‌ఎంసీ తెలిపింది. ఇక కల్లు దుకాణాలు కూడా బంద్ కానున్నాయి. మద్యం విక్రయిస్తే ఎక్సైజ్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేసే అవకాశం కూడా ఉంటుంది. హైదరాబాద్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా అక్టోబర్ 2న మద్యం అమ్మకాలు బంద్ అవుతాయి. దేశవ్యాప్తంగా డ్రైడే అమల్లో ఉంటుంది. అటు చికెన్, మటన్, బీఫ్ దుకాణాలు కూడా బంద్ అవుతాయి. మేకలు, గొర్రెలు, పశువుల వధశాలలతో పాటు చికెన్, మటన్, బీఫ్ షాపులు అక్టోబర్ 2న పూర్తిగా మూతపడనున్నాయి.

# దేశంలో మొట్టమొదటిసారి.. మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డిపై బినామీ యాక్ట్ కింద కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

దేశంలోనే తొలిసారి బినామీ యాక్ట్ కింద కేసు నమోదైంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో మాజీ డీఎస్పీ భీమ్‌రెడ్డి, ఆయన బినామీలపై మొట్టమొదటిసారి బినామీ యాక్ట్ కింద కేసులు నమోదు అయ్యాయి. గతంలో తెలంగాణ, కర్ణాటకలోని 16 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించి రూ.200 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించాయి. ఆయన బినామీల ఇళ్లల్లో జరిగిన సోదాల్లో ఆస్తుల పత్రాలు, నగదు, బంగారం వివరాలు లభించాయి. వాటి అసలు యజమాని, ఎక్కడి నుంచి వచ్చాయి, భీమ్‌రెడ్డితో వారికి ఉన్న సంబంధాలపై ఏసీబీ, ఐటీ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

అక్రమాస్తుల కేసులో సస్పెండ్ అయిన తెలంగాణ మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి కేసులో సంచలన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే భారీగా ఆస్తులను గుర్తించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ).. ఆ తర్వాత చేపట్టిన దర్యాప్తు ఆధారంగా ఇప్పుడు ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా రంగంలోకి దిగింది. దీంతో ఈ కేసులో దర్యాప్తు సంస్థలు ఏసీబీ, ఐటీ మరింత దూకుడు పెంచాయి. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల చట్టం కింద కేసులు నమోదు చేశాయి. ఇది దేశంలోనే తొలిసారిగా బినామీ లావాదేవీల చట్టం కింద ఇలాంటి కేసుల నమోదు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. జూన్ 27వ తేదీన నమోదైన ఈ కేసులో భాగంగా తెలంగాణ, కర్ణాటకలోని పలు ప్రాంతాల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లు వంటి ఆస్తులకు సంబంధించిన వివరాలను అధికారులు గుర్తించినట్లు సమాచారం. మొత్తం 16 ప్రాంతాల్లో నిర్వహించిన తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.200 కోట్లకు పైగా విలువైన ఆస్తులు గుర్తించినట్లు ఏసీబీ వర్గాల ద్వారా వెల్లడైంది.

ఈ దర్యాప్తులో కొన్ని ఆస్తులు ఇతర వ్యక్తుల పేర్లపై ఉన్నప్పటికీ వాటి వెనుక భీమ్‌రెడ్డి పెట్టుబడులు ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమైనట్లు తెలుస్తోంది. దీంతో బినామీ ఆస్తుల కోణంలోనూ దర్యాప్తును అధికారులు చేపట్టారు. బినామీ ఆస్తులకు సంబంధించిన ఆధారాలను సేకరించేందుకు ఏసీబీ అధికారులు కోర్టు నుంచి సెర్చ్ వారెంట్లు పొందారు. చార్టర్డ్ అకౌంటెంట్ వెంకటేష్ సహా మొత్తం 8 మంది ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు.

హైదరాబాద్‌లోని పుప్పాలగూడతో పాటు ఇతర ప్రాంతాల్లో జరిగిన ఈ సోదాల్లో ఆస్తులకు సంబంధించిన పత్రాలు, నగదు, బంగారం, ఇతర కీలక ఆధారాలను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తుల కొనుగోలుకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది.. ఆ ఆస్తులకు అసలు యజమాని ఎవరు అనే అంశాలను దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్నాయి.

ఏసీబీ దర్యాప్తులో లభించిన సమాచారాన్ని పరిశీలించిన ఐటీ శాఖ.. భీమ్‌రెడ్డికి బినామీలుగా అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ప్రాపర్టీ ట్రాన్సాక్షన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. బినామీ పేర్లపై ఉన్న ఆస్తులకు అసలు పెట్టుబడులు ఎవరివి.. ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలం ఏంటి.. ఆస్తులను ఎవరు కంట్రోల్ చేస్తున్నారు వంటి అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించారు.

బినామీ చట్టం కింద నమోదైన కేసుల నేపథ్యంలో సంబంధిత ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దర్యాప్తులో బినామీ లావాదేవీలు నిర్ధారణ అయితే ఆయా ఆస్తులపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. భీమ్‌రెడ్డి వ్యవహారంలో ఏసీబీ ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ.200 కోట్లకు పైగా ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భూములు, ఇళ్లు, ఇతర స్థిరాస్తులతో పాటు బ్యాంకు ఖాతాలు, పెట్టుబడులకు సంబంధించిన వివరాలు కూడా ఉన్నట్లు సమాచారం.

బినామీల పేరిట ఉన్న ఆస్తులు కూడా దర్యాప్తులో భాగం కావడంతో మొత్తం ఆస్తుల విలువ మరింత పెరిగే అవకాశం ఉందా అనే కోణంలో అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ కేసులో సుమారు 57 రోజుల పాటు భీమ్‌రెడ్డి చంచల్‌గూడ జైలులో రిమాండ్‌లో ఉన్నారు. ఆ తర్వాత సెప్టెంబర్ 1వ తేదీన బెయిల్‌పై విడుదల అయ్యారు. అయితే ఆయనపై నమోదైన కేసులో దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ప్రస్తుతం ఏసీబీతో పాటు ఐటీ అధికారులు కూడా బినామీ ఆస్తులపై దృష్టి పెట్టడంతో కేసు మరింత కీలకంగా మారింది. మరోవైపు ఈ వ్యవహారంలో ఈడీ కూడా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ కేసులో బినామీ ఆస్తులపై దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో మీరు ఏం అభిప్రాయపడుతున్నారు? మీ అభిప్రాయాన్ని కామెంట్ బాక్స్‌లో పంచుకోండి.

## ప్రేమను నిరాకరించిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిపై దాడి



ప్రేమిస్తున్నా.. పెళ్లి చేసుకుంటానంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని ఓ యువకుడు ఏడాది కాలంగా వేధిస్తున్నాడు. నిరాకరించిన ఆమెపై విచక్షణ రహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన యువతిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఆర్జీఐఏ పోలీసుల వివరాల ప్రకారం.. ఝార్ఖండ్‌కు చెందిన యువతి(25) ఐటీ ఉద్యోగిని. హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ మాదాపూర్‌లో నివాసం ఉంటోంది. అదే సంస్థలో పని చేస్తున్న ఆకాశ్.. ప్రేమిస్తున్నానంటూ వెంటపడుతున్నాడు. గతంలో ఆమె మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెనక్కి తగ్గాడు. దిల్లీలోని బంధువుల వద్దకు వెళ్లి తిరిగి వస్తున్న ఆమెను శంషాబాద్ విమానాశ్రయంలో బెదిరించి కారులో ఎక్కించుకుని హైదరాబాద్ వైపు బయలుదేరాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. కోపంతో ఆకాశ్ ఆమెను పిడిగుద్దులు గుద్ది కారు నుంచి దింపేసి పరారయ్యాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పేషెంట్లుగా వెళ్లిన పోలీసులు...

# నకిలీ డాక్టర్లకు బిగ్ షాక్!

మొదటిపేజీ తరువాయి

మల్లాపూర్ చండీయానగర్‌లో నవోదయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో చికిత్స అందిస్తున్న ఇస్మాయిల్, వెంకటరమణ కాలనీలో రుదీక్ష మెడికల్ జనరల్ స్టోర్ పేరుతో గంగుల సాయితేజ, సూర్యనగర్‌లో వెంకటేశ్వర ఫస్ట్‌ఎయిడ్ సెంటర్ పేరుతో వైద్యసేవలు అందిస్తున్న పూల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మైబెల్లి తెలిపారు.

గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 'మైసమ్మ ఫస్ట్ ఎయిడ్ క్లినిక్' పేరుతో క్లినిక్ నిర్వహిస్తున్న కేశవరావు అనే వ్యక్తిని పోలీసులు గుర్తించారు. క్లినిక్ వద్ద రిజిస్ట్రేషన్ నంబర్ పేరుతో వివరాలు ప్రదర్శించినప్పటికీ, పోలీసులు తనిఖీ చేసిన సమయంలో సరైన అనుమతులు, పత్రాలు చూపించలేదని సమాచారం. మల్కాజిగిరి ఎస్ఓటీ పోలీసులు క్లినిక్‌పై దాడి చేసి కేశవరావును అదుపులోకి తీసుకున్నారు. కాగా, బోడుప్పల్ బొల్లిగూడెం శ్రీసాయి నగర్ శ్రీలక్ష??మీనర్సిహ క్లినిక్ నిర్వహిస్తున్న బోడ శ్యాంసుందర్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

## ప్రభుత్వానికి మంచి పేరు వచ్చినా, చెడ్డపేరు వచ్చినా ఉద్యోగుల వల్లే: రేవంత్

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే.. ఉద్యోగులే ప్రభుత్వ ప్రతినిధులని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం.. కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. సహాయం కోసం వచ్చిన వాళ్లను మన కుటుంబ సభ్యుల్లా చూడాలని అధికారులకు సూచించారు.

"అందరి సహకారంతోనే సమస్యలు పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇంకా సమస్యలున్నాయి.. ప్రజలకు సేవలందిస్తూనే సమస్యలు పరిష్కరించుకోవాలి. 10.5లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులే 4 కోట్ల ప్రజలకు సేవలందిస్తున్నారు. మూడు శాతం ఉద్యోగులు 97 శాతం ప్రజలకు సేవ చేయడం శ్రమతో కూడిన పని. మంచి పేరు వచ్చినా, చెడ్డపేరు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగుల వల్లే. సమస్యల పట్ల ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పనిచేయట్లేదంటారు. ప్రజల కోసం ఎన్ని చట్టాలు చేసినా.. నిధులు ఇచ్చినా చేరవేయాల్సింది ఉద్యోగులే. పేదల సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్ కార్యాలయం ఉపయోగపడాలి" అని సీఎం అన్నారు. సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ , రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఉల్లి పండించే ప్రాంతంలోనే కిలో 90 రూపాయలు..

మొదటిపేజీ తరువాయి

సిటీకి ఎక్కువగా సిల్లోడ్, అలంద్, ఫులంబ్రి, గనోరి.. మొదలైన ప్రాంతాల నుంచి వస్తుంటాయి. అయితే వర్షాభావం కారణంగా పంట సాగు తగ్గిందని.. సిటీకి ఉల్లిగడ్డలు చాలా మేరకు తగ్గిపోయాయని చెబుతున్నారు. ఉల్లి పండించే ప్రాంతంలోనే ఇలా ఉంటే ఇతర ప్రాంతాల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు.

## ఎయిర్‌పోర్టులో అనుమానంగా కనిపించిన ప్రయాణికుడు.. ఆపి చెక్ చేయగా..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం, పోలీసులు కొత్త విధానాలను అమలు చేస్తుంటే.. కొందరు కేటుగాళ్లు మాత్రం.. అక్రమంగా రాష్ట్రంలోకి మత్తుపదార్థాలను సరఫరా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా ఇలానే శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.24.5 కోట్ల విలువైన కొకైన్‌ను సీజ్ చేశారు డీఆర్ఐ అధికారులు.

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి విదేశాల నుంచి హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఓ ప్రయాణికుడి దగ్గర ఈ భారీ మొత్తంలోని కొకైన్ పట్టుబడింది. ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వస్తుండగా.. సదరు ప్రయాణికుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన డీఆర్ఐ అధికారులు.. అతన్ని ఆపి చెక్ చేయగా.. క్యాబిన్ బ్యాగేజీలో ఏడు డార్క్ చాక్లెట్ డబ్బాలు కనిపించాయి.

అయితే వాటిని ఓపెన్ చేసి చూడగా.. అందులో చాక్లెట్లతో పాటు 207 కొకైన్ క్యాప్సూల్స్ ఉన్నట్టు గుర్తించారు అధికారులు. పట్టుబడిన కొకైన్ మొత్తం సుమారు 4.9 కేజీలు ఉందని... బహిరంగ మార్కెట్‌లో ఈ కొకైన్ విలువ రూ.24.5 కోట్ల వరకు ఉండొచ్చని అధికారులు తెలిపారు. దీంతో అతన్ని అదుపులోకి తీసుకున్న అధికారులు ఘటనపై కేసు నమోదు చేసి.. ఈ రాకెట్ వెనుక ఇంకెవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.

## రష్యాలో ఉద్యోగ ఆఫర్లకు ఆకర్షితులు కావద్దు! - కేంద్రం హెచ్చరిక



విదేశాల్లో ఉద్యోగాలంటూ వస్తున్న వార్తలపై భారత విదేశాంగ శాఖ మరోసారి స్పందించింది. రష్యా సాయుధ దళాల్లో భారతీయులను నియమించుకుంటున్నట్లు నివేదికలు వస్తూనే ఉన్నాయని, ఇందులో ఉన్న నష్టాలు, ప్రమాదాల గురించి గత రెండేళ్లుగా చెబుతూనే ఉన్నామని పేర్కొంది. విదేశాల్లో ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించే భారతీయులు.. ధ్రువీకరించని వ్యక్తులు, ఏజెంట్ల ఆఫర్లకు ఆకర్షితులు కావొద్దని హెచ్చరించింది. ఈ మేరకు విదేశాంశ శాఖ అడ్వైజరీ జారీ చేసింది.

రష్యన్ సాయుధ దళాల్లో చేరితే భారీగా డబ్బు వస్తుందని, ఆ తర్వాత భారత ప్రభుత్వాన్ని ఆశ్రయించి విడుదల కావచ్చని భావించి ఉద్దేశపూర్వకంగా రష్యా సైన్యంలో చేరేందుకు సిద్ధమవుతున్న వారినీ చూశామని కేంద్రం పేర్కొంది. కానీ, ఇది ప్రమాదకరమైన మార్గమని.. ఇటువంటి వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని ఉద్ఘాటించింది.

భారత పౌరసత్వాన్ని వదులుకొని, రష్యా పాస్‌పోర్టు తీసుకొని అక్కడి సైన్యంలో చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నట్లు కూడా తమ దృష్టికి వచ్చిందని కేంద్రం వెల్లడించింది. భారత అధికారులను సంప్రదించకుండానే ఇప్పటికే పలువురు ఇలా చేశారని చెప్పింది. తాత్కాలిక ఆర్థిక ప్రయోజనాల కోసం ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించింది.

విదేశీ పౌరులను రష్యా సాయుధ దళాల్లో చేర్చేందుకు ప్రైవేట్ సంస్థలు, కొన్ని గ్రూపులు ప్రయత్నిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని కేంద్రం తెలిపింది. విదేశాంగశాఖలో నమోదు కాని అనధికార ఏజెంట్ల నుంచి ఉద్యోగ ఆఫర్లు అంగీకరించే ముందు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది.

# "హలో కళాకారుడా.. చలో రవీంద్రభారతి" ముట్టడికి వెళ్తుండగా రాజోజు మధు అరెస్ట్

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 30(జనసముద్రం)**




తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కళాకారుల ఉద్యోగాల సాధన కోసం చేపట్టిన "హలో కళాకారుడా.. చలో రవీంద్రభారతి" ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం మండల ఇన్‌చార్జి, కళాకారుడు రాజోజు మధును ఎల్కతుర్తి పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసి అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.కళాకారుల ఉద్యోగాల సాధనతో పాటు తెలంగాణ ఉద్యమ సమయంలో కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతి ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన రాజోజు మధును పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా రాజోజు మధు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కళాకారులు తమ ఆట, పాట, మాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కళాకారులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టి ఉద్యమంలో భాగస్వాములయ్యారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన అనంతరం కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి, వారికి తగిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమయంలో కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.కళాకారుల సమస్యలను పరిష్కరించకుండా కేవలం హామీలకే పరిమితం చేయడం సరికాదన్నారు.కళాకారుల ఉద్యోగాల సాధనకు ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు."తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మా ఉద్యమం ఆగదు. కళాకారుల హక్కుల కోసం శాంతియుతంగా మా పోరాటాన్ని కొనసాగిస్తాం. ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులతో ఉద్యమాన్ని అడ్డుకోలేరు" అని రాజోజు మధు అన్నారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కళాకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అర్హులైన కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన కోరారు. కళాకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కళాకారుల ఉద్యోగాల సాధన కోసం తమ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని రాజోజు మధు స్పష్టం చేశారు.

# రెండున్నరేళ్లలో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతం

- 14 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు.. 354 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- కొత్త సబ్‌స్టేషన్‌తో మెరుగైన సరఫరా.. కెపాసిటర్ బ్యాంకులు, బ్రేకర్లతో నెట్‌వర్క్ పటిష్టం

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్ అక్టోబర్ 1,2026 :**



ఆసిఫాబాద్ సర్కిల్ పరిధిలో గత రెండున్నరేళ్లుగా విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధికి విస్తృత చర్యలు చేపట్టినట్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ ఉత్తమ్ జాడే తెలిపారు. వినియోగదారులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు.

### అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు

భవిష్యత్‌లో విద్యుత్ లోడ్ పెరిగే అవకాశాలను ముందుగానే గుర్తించి క్షేత్రస్థాయిలో 14 అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 354 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు ఉత్తమ్ జాడే వివరించారు. వీటి ఏర్పాటుతో అధిక లోడ్ ఉన్న ప్రాంతాల్లో సరఫరా సామర్థ్యం పెరగడంతో పాటు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించే అవకాశం ఏర్పడిందన్నారు.

### కొత్త సబ్‌స్టేషన్‌తో సరఫరా సామర్థ్యం పెంపు

విద్యుత్ అవసరాలు అధికంగా ఉన్న ప్రాంతంలో కొత్త సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీనివల్ల విద్యుత్ సరఫరా దూరం తగ్గడంతో పాటు సంబంధిత ప్రాంతాల్లో వోల్టేజ్ స్థాయి మెరుగుపడిందన్నారు. కొత్త సబ్‌స్టేషన్ ద్వారా ఇప్పటికే ఉన్న సబ్‌స్టేషన్లపై ఉన్న లోడ్‌ను విభజించడం సాధ్యమైందని, తద్వారా ఓవర్‌లోడింగ్‌ను నియంత్రించడంతో పాటు భవిష్యత్‌లో పెరిగే విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా నెట్‌వర్క్‌ను సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

### కెపాసిటర్ బ్యాంకులు, బ్రేకర్ల ఏర్పాటు

వివిధ సబ్‌స్టేషన్లలో 4 కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు ఉత్తమ్ జాడే తెలిపారు. ఇవి రియాక్టివ్ పవర్ నిర్వహణకు తోడ్పడటంతో పాటు వోల్టేజ్ ప్రొఫైల్‌ను మెరుగుపరచడంలో కీలకంగా పనిచేస్తాయని వివరించారు.
అదేవిధంగా వివిధ సబ్‌స్టేషన్లలో 16 బ్రేకర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా విద్యుత్ లోపాలను వేగంగా గుర్తించి, లోపం ఉన్న విభాగాన్ని ఇతర నెట్‌వర్క్ నుంచి వేరు చేయడం, విద్యుత్ పరికరాలను రక్షించడం, సరఫరాను త్వరగా పునరుద్ధరించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

### భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ నెట్‌వర్క్

జిల్లాలో విద్యుత్ వినియోగం నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని టీజీఎన్‌పీడీసీఎల్ పంపిణీ నెట్‌వర్క్‌ను ముందుగానే బలోపేతం చేస్తున్నట్లు ఉత్తమ్ జాడే తెలిపారు. కేవలం ప్రస్తుత విద్యుత్ లోడ్‌ను తీర్చడమే కాకుండా రాబోయే సంవత్సరాల్లో పెరిగే డిమాండ్‌ను కూడా సమర్థవంతంగా నిర్వహించేలా విద్యుత్ మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.
విద్యుత్ సరఫరాలో నాణ్యత, విశ్వసనీయతను మరింత పెంచడంతో పాటు వినియోగదారుల

# ఏ.ఐ.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా దేవత్ పల్లి యువకుడు ముదిగొండ మురళీకృష్ణ

- మురళీ కృష్ణకు దేవత్‌పల్లి గ్రామస్తుల హృదయపూర్వక అభినందనలు

**జన సముద్రం న్యూస్ ।నల్లగొండ। నాంపల్లి। సెప్టెంబర్ 30**




నాంపల్లి మండలం దేవత్ పల్లి గ్రామానికి చెందిన ముదిగొండ మురళీకృష్ణ ఏ.ఐ.ఎస్.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా దేవత్ పల్లి గ్రామస్తులు యువత విద్యార్థులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామానికి చెందిన యువకుడు విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ రాష్ట్రస్థాయి బాధ్యతను చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల సమస్యలు విద్యారంగ సమస్యలపై నిరంతరం స్పందిస్తూ విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న మురళీ కృష్ణకు ఏ.ఐ.ఎస్.ఎఫ్ రాష్ట్రస్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఒక యువకుడు విద్యార్థి ఉద్యమంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని రాష్ట్రస్థాయి బాధ్యతను చేపట్టడం దేవత్ పల్లి గ్రామానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.
విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయడం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వంటి అంశాలపై మురళీకృష్ణ మరింత బాధ్యతగా పనిచేయాలని గ్రామస్తులు ఆకాంక్షించారు.విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా యువతకు ఆదర్శంగా నిలుస్తూ తన నూతన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.
మురళీకృష్ణ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడం పట్ల దేవత్ పల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు విద్యార్థులు స్నేహితులు ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత బాధ్యతలు చేపట్టి విద్యార్థులు యువత కోసం సేవ చేయాలని ఆకాంక్షించారు.దేవత్‌పల్లి మట్టిలో పుట్టి విద్యార్థి ఉద్యమంలో అడుగులు వేసి.. రాష్ట్రస్థాయి బాధ్యతను అందుకున్న ముదిగొండ మురళీకృష్ణకు మా హృదయపూర్వక అభినందనలు.విద్యార్థుల సమస్యల కోసం మీ పోరాటం మరింత బలంగా కొనసాగాలి నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలి అని గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# MRPS సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ మేళ్లచెరువు ముక్కంటికి సన్మానం

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 1 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ అలవాల రవి**





30/9/2026 ఈరోజు హుజూర్నగర్ ఐఎన్టీయూసీ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సలిగంటి జానయ్య ఆధ్వర్యంలో సన్మానించారు సలికంటి జానయ్య మాట్లాడుతూ నా తోటి కార్మికుడు మేళ్లచెరువు ముక్కంటి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కుల సంఘాలు బలోపేతానికి సహకరించుకోవాలని అందరం కలిసి ఐకమత్యంతో పోరాడాలని ఏ సమస్య వచ్చినా సమస్య మీద నిలబడి ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు ప్రతి ఒక్క కార్మికులు కూడా అంచలంచలుగా ఎదగాలని ఉన్నత స్థాయి పదవుల్లో ఉండాలని కోరుకుంటున్నాంఅన్నారు మెళ్ళచెరువు ముక్కంటి మాట్లాడుతూ నామీద నమ్మకం తో ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన జాతీయ కార్యవర్గానికి రాష్ట్ర రాష్ట్ర కార్యవర్గానికి జిల్లా కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు నియోజకవర్గ కమిటీలు మండల కమిటీలు గ్రామ కమిటీలు వేస్తానని చెప్పారు ఈ కార్యక్రమంలో ముత్యాల వీరయ్య మోదాల సీతారాములు చెల్లా శ్రీను శీలం రాజు చలిగంటి జనార్ధన్ పగిడి వెంకన్న కారంగుల అంజి కుంజ లక్ష్మీనారాయణ గడ్డం నాగరాజు సాకిలేటి సుబ్బారావు తదితర కార్మికులు పాల్గొన్నారు

# ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

**వెల్దండ,అక్టోబర్,01 (జనసముద్రం న్యూస్)**



వెల్దండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం చేర్కూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వర్కర్లకు ప్రత్యేక ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజా ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న పంచాయతీ కార్మికుల ఆరోగ్యం చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు,ప్రతీ వర్కర్ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఇటువంటి హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,?అనంతరం వెల్దండ వైద్య బృందం గ్రామపంచాయతీ సిబ్బందికి బిపి (రక్తపోటు), షుగర్ తదితర ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య, పురుగుల రమేష్,గొర్రె జంగయ్య,కేశమోని జంగయ్య, పి హెచ్ సి వైద్య బృందం, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# చిరు వ్యాపారులకు అండగా షాపింగ్ కాంప్లెక్స్

**జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**




ఆమనగల్లు పట్టణంలోని చిరు వ్యాపారులందరికీ న్యాయం జరిగేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హామీ ఇచ్చారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు అవ్వారి శివలింగం తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పత్యానాయక్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ కోర్టు కేసును ఎమ్మెల్యే హామీతో చిరు వ్యాపారులందరూ కలిసి ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యేలు చిరు వ్యాపారులకు స్పష్టమైన హామీ ఇవ్వకుండా కాలయాపన చేయడంతో కేసులు కొనసాగాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిరు వ్యాపారులతో సమావేశమై షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్పష్టమైన హామీ ఇవ్వడంతో కేసులను ఉపసంహరించుకున్నారని చెప్పారు. అతి త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆమనగల్లులో ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేసేలా ఆరోపణలు చేస్తున్నాయని వారు విమర్శించారు. సమావేశంలో కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మండ్లి రాములు, కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ ఖాదర్, మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, ఆదివాసి రాష్ట్ర కో ఆర్డినేటర్ కృష్ణ నాయక్, నాయకులు పర్వతాలు, గాజుల శ్రీను, కాలే మల్లయ్య, బాబా, సురేష్, ఎంగలి ప్రసాద్, ఒగ్గు మహేష్, వెంకటేశ్ రెడ్డి, అండెకార్ రాజు, ఆలీం, కొండల్ రెడ్డి, వస్పుల శ్రీకాంత్, ఫరీద్, రాఘవేందర్, శ్రీను నాయక్, ఫిరోజ్, కొప్పు శ్రీశైలం, శివ తదితరులు పాల్గొన్నారు.

# నీటి కష్టాలని వెంటనే తీర్చాలి ఏం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు

**జన సముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతి నిధి అక్టోబర్ 1**



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం అల్లా పూర్ డివిజన్ శబ్దార్ నగర్ , రాజీవ్ గాంధీ నగర్ లో పర్యటించారు..ఇందులో ప్రధానంగా..రాజీవ్ గాంధీ నగర్ లో వాటర్ సమస్యను ప్రజలు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకురాగా.. ఆ ప్రాంతాన్ని పరిశీలించి ఎప్పటినుంచో కనెక్షన్ ఉన్న వాటర్ కనెక్షన్ కలపట్లేదు అని వెంటనే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈ వాటర్ కనెక్షన్ కలపాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.. అలాగే కట్ట వద్ద రోడ్డు నిర్మాణం కొరకు..1 కోటి 75 లక్షలు నిధులు మంజూరు చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత కెసిఆర్ పాలనలో ఎక్కడ నిధులు కొరత లేకుండా ప్రజలకు మౌలిక సదుపాయాలు అందించడంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునేవారుము అని ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కనీస మౌలిక సదుపాయాలు కూడా ప్రజలకు అందించడం లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు..విద్యుత్ ,మంచినీరు వంటి సమస్యలు తలెత్తుతున్నాయని మునిసిపల్ సిబ్బంది కూడా సరిగ్గా పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు ..ప్రజా పాలన అంటూ ఊక దంపతుల ఉపన్యాసాలు,అస్తవ్యస్త ప్రకటనలకే పరిమితం అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ప్రజలు విసిగి పోయారని.. మళ్ళీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబియా గౌసుద్దీన్,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్ గౌసిద్దిన్, అధికారులు.నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అండర్-14 ఖో-ఖోలో ఎల్కతుర్తి మండలానికి ప్రథమ స్థానం

- క్రీడా ప్రతిభతో మెరిసిన బాలికలు.. ఎంఈఓ అభినందనలు

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 30 (జనసముద్రం)**



హనుమకొండలోని జీఎన్‌ఎస్‌లో నిర్వహించిన 70వ ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో బాలికల అండర్-14 ఖో-ఖో విభాగంలో ఎల్కతుర్తి మండల జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది.హోరాహోరీగా సాగిన పోటీల్లో ఎల్కతుర్తి బాలికలు వేగం, చురుకుదనం, సమష్టి కృషి, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఎంఈఓ చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండల బాలికలు అండర్-14 ఖో-ఖోలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు.విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు పాఠశాల స్థాయి నుంచే క్రీడా ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సమష్టి భావనతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతాయని తెలిపారు. విజేతలైన విద్యార్థినులను, వారికి శిక్షణ అందించిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల వ్యాయామ ఉపాధ్యాయులు ధనలక్ష్మి, రాములు, సుధాకర్, ప్రేమ్, ప్రసాద్, స్వరూప, ప్రభావతి, శ్రీకాంత్, కర్రె తిరుపతి, ఉదయ్, పూర్ణిమ, ఉషారాణి, కిరణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్కూల్ అసిస్టెంట్ అక్కపత్రి డైసీ క్రిస్టినా పదవీ విరమణ కార్యక్రమం

**(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా బ్యూరో**



మోరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ టీచర్‌గా సేవలందించిన అక్కపత్రి డైసీ క్రిస్టినా గారి పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల సింగిల్ విండో చైర్మన్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ ఆగునూరి గంగరాజం, వార్డు మెంబర్ కుర్మ తిరుపతి రెడ్డి, నాయకులు కక్కెర కరుణాకర్ రావు, దుమాల దేవయ్య, హైస్కూల్ హెడ్‌మాస్టర్ బన్నా, ప్రేమ స్కూల్ హెడ్‌మాస్టర్ సుగుణ మేడం, పాఠశాల సిబ్బంది పాల్గొని అక్కపత్రి డైసీ క్రిస్టినా గారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె పాఠశాలకు అందించిన సేవలను పలువురు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆమె ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30, 2026:**





సాధారణంగా సాగుచేసే వరి పత్తి మొక్కజొన్న కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కిసాన్ మేళా కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రత్నం సుకుమారి, రామగిరి బానేష్, అక్కల వెంకటేశ్వర్లు, దుర్గం లక్ష్మీనారాయణ, మహేష్ ప్రసాద్ తివారి, ఆత్మ చైర్మన్ లు ఆర్. సత్తయ్య, ఓడేటి హనుమంతు, సింగతి మురళి, రఘునందన్ రెడ్డి లతో కలిసి హాజరై స్టాళ్లను పరిశీలించి, మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ రైతులు వరి, పత్తి పంటలతో పాటు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండి అధిక లాభాలను అందించే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని తెలిపారు. ఫర్టిలైజర్స్, సేంద్రియ వ్యవసాయం, పామాయిల్ సాగు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలు, మత్స్యశాఖకు సంబంధించిన ఉత్పత్తులు, వ్యవసాయానికి ఉపయోగపడే ఎలక్ట్రానిక్ వాహనాలు రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. సాంకేతికతతో రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని, ఉత్పాదకతను పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు మార్కెట్ పరిస్థితులు, పంటలకు లభించే ధరలు, సాగు వ్యయం, నీటి లభ్యత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అధిక లాభాలను అందించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్, పందిరి సాగు, పండ్ల సాగు వంటి పంటలపై దృష్టి సారించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తూ వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకంలో అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, మత్స్యశాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కొరకు చేప పిల్లలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందని తెలిపారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని సాగు ప్రణాళిక పకడ్బందీగా చేసుకోవాలని, నానో యూరియా, నానో డి ఎ పి వినియోగం వలన కలిగే లాభాలను రైతులకు వివరించాలని తెలిపారు. రైతుల కొరకు జిల్లాలోని లక్షెట్టిపేటలో విత్తన శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులు తెలుసుకోవాలని తెలిపారు. ప్రభుత్వాలు కల్పిస్తున్న రాయితీ, సహకారాన్ని రైతులకు వివరించి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆరోగ్యమైన పంట ఉత్పాదకత పెంపొందించేలా అధికారులు, స్వయం సహాయక సంఘాల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవాలని, ప్రజలకు ఆరోగ్యకరమైన, సహజసిద్ధమైన పంట ఉత్పత్తులను అందించేలా కృషి చేయాలని తెలిపారు. వరి, మొక్క, పత్తి వంటి సాధారణ పంటలే కాకుండా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కల్పిస్తున్న అవకాశాలపై రైతులు చైతన్యవంతులు కావాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు అందిస్తున్న పంట మెలకువలు, సూచనలను పాటిస్తూ తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంట దిగుబడి సాధించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రైతులు ముందుకు రావాలని తెలిపారు. అనంతరం జిల్లాలో ఉత్తమంగా వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, వివిధ సంస్థల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# రాంనగర్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం,

**•జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 30, 2026**





మహిళ, శిశు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పోషణ మాసం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో బుధవారం మంచిర్యాల పట్టణంలోని రాంనగర్ సెక్టార్ లో పోషణ మాసం ను ఘనంగా నిర్వహించడం జరిగిందని జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, డివిజన్ కార్పొరేటర్ శ్రీలక్ష్మి, సి డి పి ఓ విష్ణుప్రియ, సూపర్‌వైజర్ జ్యోతి లతో కలిసి గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాలను చిన్ననాటి నుంచే అలవర్చాలని తెలిపారు. పోషణ మాసం కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, ప్రారంభ విద్యపై అవగాహన మరింత పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యకరమైన తరం నిర్మాణానికి తల్లిదండ్రులు, అంగన్‌వాడీ సిబ్బంది, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
అనంతరం గర్భిణీలకు శ్రీమంతాల కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బి.సి. సతీష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, చిన్నారులు పాల్గొన్నారు.

# సంఘం అభివృద్ధికి సమష్టి కృషి చేయాలి

**(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా బ్యూరో**



జగిత్యాల: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్, జగిత్యాల సర్వసభ్య సమావేశం సంఘం పీఏసీ/అధ్యక్షులు శ్రీ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి అధ్యక్షతన బుధవారం సంఘ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.
ఈ సమావేశంలో సంఘం ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, సభ్యులకు అందిస్తున్న రుణ సదుపాయాలు, రుణాల వసూళ్లు, సంఘం ఆదాయ--వ్యయాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సభ్యులతో విస్తృతంగా చర్చించారు.
2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌పై చర్చించి, సంఘం ఆర్థిక ప్రగతికి అనుగుణంగా ఆదాయ--వ్యయాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాల్సిన అవసరాన్ని సభ్యులకు వివరించారు. అలాగే 01-04-2026 నుంచి 25-09-2026 వరకు సంఘంలో జరిగిన జమ--ఖర్చుల వివరాలను సభ్యుల సమక్షంలో పరిశీలించి, వాటిపై చర్చించారు.
వాయిదా మీరిన రుణాల వసూళ్లపై నిర్ణయం
సంఘం ద్వారా సభ్యులకు గతంలో మంజూరు చేసిన రుణాలకు సంబంధించిన వాయిదాలను సకాలంలో చెల్లించని బకాయిల వసూళ్లపై సమావేశంలో ప్రత్యేకంగా చర్చించారు. సంఘ ఆర్థిక పరిపుష్టికి రుణాల సకాలంలో వసూళ్లు ఎంతో ముఖ్యమని సభ్యులు అభిప్రాయపడ్డారు.
వాయిదా మీరిన రుణాలను సంబంధిత సభ్యులు నిర్ణీత గడువులోగా చెల్లించేలా చర్యలు చేపట్టడంతో పాటు, బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేసే వారి విషయంలో సంఘ నిబంధనల ప్రకారం, చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించారు.
12 మంది సభ్యులకు రూ.10.99 లక్షల రుణాలు
సంఘ సభ్యుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, వారి ఆర్థిక అవసరాలకు ఉపయోగపడే విధంగా సంఘం ద్వారా 12 మంది సభ్యులకు మొత్తం రూ.10,99,000/- (రూపాయలు పది లక్షల తొంభై తొమ్మిది వేల మాత్రమే) స్వల్పకాలిక రుణాలు మంజూరు చేసి అందజేశారు.
సభ్యులకు అవసరమైన సమయంలో సహకారం అందిస్తూ, సహకార స్ఫూర్తితో వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడే విధంగా సంఘం కార్యకలాపాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు.
సంఘ అభివృద్ధిపై చర్చ
సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం, సభ్యులకు అందుబాటులో ఉన్న సేవలను మెరుగుపరచడం, రుణాల వసూళ్లను వేగవంతం చేయడం, సంఘ ఆర్థిక క్రమశిక్షణను పాటించడం వంటి అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.
సంఘం ద్వారా అందుతున్న సేవలను సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని, తీసుకున్న రుణాలను నిర్ణీత గడువులోగా చెల్లించి సంఘ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని సమావేశంలో సూచించారు.
ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ పర్సన్ ఇన్‌చార్జిలు అల్లాల రమేష్ రావు, శ్రీమతి బేతి రాజవ్వ లక్ష్మి రెడ్డి, ముప్పారపు దేవమ్మ, నీలం లక్ష్మి నర్సయ్య, తోట గంగరాజం, కొక్కుల శంకరయ్య, సంఘ కార్యదర్శి గాజెంగి వేణు, సంఘ సిబ్బంది బోయిని రాజేష్, అది మల్లేశం, కొక్కుల నవీన్, ఇట్టే సుమన్, పోతుగంటి అజయ్, నారాయణతో పాటు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
సభ్యుల సమక్షంలో వివిధ అంశాలపై చర్చించిన అనంతరం పలు నిర్ణయాలను ఏకగ్రీవంగా ఆమోదిస్తూ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# భీమారం మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా దాసరి ప్రకాష్ ఎన్నిక,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30:**

భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా భీమారం గ్రామానికి చెందిన దాసరి ప్రకాష్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా దాసరి ప్రకాష్, మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డ వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల జిల్లా



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పైడిమల్ల

నర్సింగ్ కు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు, భీమారం మండలంలోని 11 గ్రామపంచాయతీలలో ఎస్సీ సెల్ విభాగాలను బలోపేతం చేస్తామని, ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

# కొత్తగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా చేయించుకోవలసిన ఎంక్వైరీ ప్రక్రియను పరిశీలిస్తున్న దొడ్ల వెంకటేష్ గౌడ్

**జన సముద్రం న్యూస్ కూకట్ పల్లి ప్రతినిధి అక్టోబర్ 1**



కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రయ కాలనీ లో నిర్వహిస్తున్న ఆన్లైన్ ద్వారా కొత్తగా పెన్షన్ దరఖాస్తు చేసుకున్న వారు తప్పనిసరిగా చేయించుకోవలసిన ఎంక్వైరీ ప్రక్రియను డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆగస్టు నెలనుండి ఆన్లైన్ విధానం ద్వారా కొత్తగా పెన్షన్ అప్లై చేసుకున్న వారు తప్పనిసరిగా ఎంక్వైరీ ని పూర్తిచేసుకోవాలని అన్నారు. ఇందు కొరకు మీ దగ్గరలో ఉన్న క్రింది సూచించిన కేంద్రాలకు మీరు స్వయంగా వెళ్లి మీరు దరఖాస్తు చేసుకున్నప్పుడు సమర్పించిన అన్ని పత్రాలను తీసుకునివెళ్ళి ఎంక్వైరీ విధానాన్ని పూర్తిచేసుకోవాలని తెలియచేశారు. ఎంక్వైరీ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత నూతనంగా దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికీ పెన్షన్ త్వరలో వస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఓ సి ముస్తఫా, బి.ఎల్.ఓ లు, బి.ఎల్. ఎ లు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలు:
1) శంషిగూడ వార్డ్ ఆఫీస్
2) దత్తాత్రయ కాలనీ సాయిబాబా టెంపుల్
3) ఆల్విన్ కాలనీ ఫేస్ 2 కామ్యూనిటీ హాల్

# సైబర్ నేరాల వలలో చిక్కొద్దు.

**విద్యార్థులకు పోలీసుల అవగాహన**

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్ అక్టోబర్ 1, 2026**



కాగజ్‌నగర్: సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్, డీఎస్పీ వహీద్ ఉద్దీన్, కాగజ్‌నగర్ టౌన్ ఎస్.హెచ్.ఓ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ యాదగిరి వివిధ పాఠశాలల్లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాల తీరుతెన్నులు, మోసాల నుంచి రక్షించుకునే విధానాలపై అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా వినియోగించాలని, తెలియని వ్యక్తుల ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, అనుమానాస్పద లింక్‌లు, ఆన్‌లైన్ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని టౌన్ ఎస్ఐ యాదగిరి తెలిపారు. విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా ఈ విషయాలపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ను వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30, 2026:**



ఎస్.ఐ.ఆర్, ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని, తదుపరి 2 రోజులలో పురోగతిని స్పష్టంగా చూపించాలని అధికారులను ఆదేశించారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి నియమ నిబంధనల ప్రకారం పరిష్కరించాలని, మీ-సేవా ధ్రువపత్రాలను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. అంతకుముందు జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రెండ్లగూడ గ్రామంలోని సర్వే నంబర్లు 160, 161 కి సంబంధించిన “అల్లం వారి కుంట” అంశంపై ప్రజావాణిలో అందిన ఫిర్యాదుపై కలెక్టరేట్ సూపరింటెండెంట్-బి, జన్నారం నీటిపారుదల శాఖ ఎఈఈ లతో కలిసి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదుదారుల వాదనలు విని, సమస్యకు సంబంధించిన అంశాలను పరిశీలించి, జన్నారం తహసిల్దార్, మండల గిర్దావర్‌కు తదుపరి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30, 2026:**

ప్రభుత్వ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, వంటశాల, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో రుచికరమైన పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిక్ బాక్సింగ్‌లో రేణు శ్రీ సత్తా.. రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్

మల్కాజిగిరి: నియోజకవర్గంలోని నేరేడ్‌మెట్ వినాయక్ నగర్ బస్తీకి చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి రేణు శ్రీ రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచింది. మూడు గుళ్ల సమీపంలోని రాజధాని హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న రేణు శ్రీ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ (ఎా+ఖీ) ఆధ్వర్యంలో నిర్వహించిన 70వ ఎా+ఖీ స్టేట్ లెవెల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లోని +ఎవీజ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన అండర్-17 విభాగం పోటీల్లో రేణు శ్రీ తన అసాధారణ ప్రతిభతో ప్రత్యర్థులను అధిగమించి బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది. చిన్ననాటి నుంచే కిక్ బాక్సింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఆమె.. కఠిన శ్రమ, పట్టుదలతో సాధన చేస్తూ రాష్ట్రస్థాయిలో ఈ ఘన విజయాన్ని అందుకుంది. కూతురు సాధించిన విజయంతో రేణు శ్రీ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. ఆమె తండ్రి, ఆటో డ్రైవర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. చిన్నతనం నుంచే తన కుమార్తె ఎంతో పట్టుదలతో కిక్ బాక్సింగ్‌లో శిక్షణ పొందుతోందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి తమ కలను నిజం చేసిందని సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రేణు శ్రీ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# తల్లీబిడ్డల ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో కీలకం

**•చింతపల్లిలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం**

**చింతపల్లి, సెప్టెంబర్ 30 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**





చింతపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లి సాయి సుమంగళి గార్డెన్స్‌లో సిడిపివో సక్కుబాయి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ, రక్తహీనత నివారణ, తల్లీబిడ్డల ఆరోగ్యంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీడీపీవో సక్కుబాయి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం వల్ల తల్లితో పాటు శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిశువు గర్భంలో ఉన్నప్పటి నుంచి తొలి రెండేళ్ల వరకు ఉండే తొలి వెయ్యి రోజులు ఎంతో కీలకమైనవని సీడీపీవో తెలిపారు. ఈ కాలంలో తల్లికి అందే పోషకాహారం, శిశువుకు అందించే పౌష్టికాహారం, సరైన సంరక్షణ శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు దోహదపడతాయని వివరించారు.

అలాగే పోషకాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూరలు, పప్పుధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పాలు, గుడ్లు వంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించి, వారిని ఆశీర్వదించారు. తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అంజమ్మ, సుగుణ, యశోద, విజయలక్ష్మి, వసంత, ప్రసన్నలక్ష్మి, వైష్ణవి, డీసీ సతీష్, బీసీ శ్రీను, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల స్వయం ఉపాధికి ఎస్పీఎం సీఎస్ఆర్ ప్రోత్సాహం

**•45 రోజుల ఉచిత కుట్టు శిక్షణ పూర్తి చేసిన 75 మంది మహిళలు**

**జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్ అక్టోబర్ 1, 2026**



కాగజ్ నగర్ : మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలనే లక్ష్యంతో ఎస్పీఎం సీఎస్ఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. కాగజ్‌నగర్ మండలం భట్టుపల్లి గ్రామంలో స్పర్శ్ సోషల్ ఫౌండేషన్ నిర్వహించిన 45 రోజుల ఉచిత కుట్టు శిక్షణను 75 మంది మహిళలు విజయవంతంగా పూర్తి చేశారు. శిక్షణ ద్వారా మహిళలకు కుట్టుపని, వస్త్రాల తయారీ తదితర అంశాల్లో ప్రాథమిక నైపుణ్యాలను అందించారు. శిక్షణ కేంద్రాన్ని ఎస్పీఎం జీఎం ఎం.ఎస్. గిరి సందర్శించి, శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. నేర్చుకున్న నైపుణ్యాలను కేవలం శిక్షణకే పరిమితం చేయకుండా, వాటిని ఆచరణలో పెట్టి స్వయం ఉపాధి మార్గాలను ఏర్పరుచుకోవాలని సూచించారు. మహిళలు తమ నైపుణ్యాలను వినియోగించుకుని కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు, భవిష్యత్తులో ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడేలా భవిష్యత్తులో మరిన్ని నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎం.ఎస్. గిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎం ఉప మేనేజర్ మనోహర్, స్పర్శ్ ఫౌండేషన్ ప్రతినిధులు సుశీల, శివ, సమాచార హక్కు రక్షణ చట్టం కొమురం భీం జిల్లా అధ్యక్షులు వంగరి ప్రవీణ్, శిక్షణ పొందిన మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పాడేరు అంబేడ్కర్ జంక్షన్ వద్ద త్రిశూల్ అవగాహన ర్యాలీ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 30**



అల్లూరి జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన "త్రిశూల్" కార్యక్రమంలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్ ఆధ్వర్యంలో పాడేరు అంబేడ్కర్ జంక్షన్ వద్ద అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

మహిళలపై నేరాల పట్ల సున్నా సహనం, సున్నా రోడ్డు ప్రమాదాలు, మాదకద్రవ్యాల పట్ల సున్నా సహనం అనే మూడు ప్రధాన లక్ష్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళల భద్రత, రహదారి భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై వివరించారు. జిల్లాలో మహిళలపై నేరాలకు సంబంధించి 32 కేసులు, 4 పోక్సో కేసులు నమోదయ్యాయి. రహదారి భద్రతకు సంబంధించి 103 ప్రమాదాలు నమోదు కాగా, వాటిలో 69 ప్రాణాంతకమైనవి, 34 ప్రాణాపాయం లేనివిగా ఉన్నాయి. మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా 81 ఎన్‌డిపిఎస్ కేసులు నమోదు చేసి 10,625 కిలోల గంజాయి, 42.9 కిలోల హష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన 138 మందితో కలిపి మొత్తం 346 మంది నిందితులుగా ఉన్నారు. 33 మందిని వ్యసన విముక్తి కార్యక్రమాల్లో చేర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ప్రజలు, యువత, మహిళలు, విద్యార్థులు, సంబంధిత శాఖల సమన్వయంతోనే త్రిశూల్ లక్ష్యాలను సాధించగలమన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలు పాటించాలని, మహిళలు, పిల్లల రక్షణకు సహకరించాలని, అక్రమ మాదకద్రవ్యాల కార్యకలాపాల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

"సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి" అని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# పర్యాటక ఉత్సవాల్లో భాగంగా అరకు లోయలో హెరిటేజ్ వాక్

**•గిరిజన విద్యార్థులకు అరకు ప్రాంత చరిత్ర, సంస్కృతి, ప్రకృతి వారసత్వంపై అవగాహన**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 30**



అల్లూరి జిల్లా

అరకు లోయ, 2026: పర్యాటక ఉత్సవాల్లో భాగంగా అరకు లోయలో హెరిటేజ్ వాక్ నిర్వహించారు.

అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రకృతి మరియు స్థానిక వారసత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం, వారసత్వ పరిరక్షణ పట్ల వారిలో బాధ్యతా భావాన్ని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.

ఈ హెరిటేజ్ వాక్‌లో అరకు లోయ పరిధిలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది బాలబాలికలు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాక్ సందర్భంగా విద్యార్థులకు అరకు ప్రాంతంలోని ప్రకృతి అందాలు, గిరిజన జీవన విధానం, సంప్రదాయాలు, కళలు మరియు సాంస్కృతిక వారసత్వం గురించి అవగాహన కల్పించారు.

అధికారులు, ప్రధానోపాధ్యాయుల భాగస్వామ్యం

ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి శ్రీ చలపతిరావు, ఏటీడబ్ల్యూఓ శ్రీ వెంకటరమణ, సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు విద్యార్థులకు పర్యాటక రంగ ప్రాధాన్యతను వివరిస్తూ, పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత, ప్రకృతి పరిరక్షణ మరియు స్థానిక సంస్కృతి, సంప్రదాయాల గౌరవం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.

హెరిటేజ్ వాక్ ద్వారా విద్యార్థుల్లో తమ ప్రాంత చరిత్ర, సంస్కృతి పట్ల అవగాహనతో పాటు వారసత్వ పరిరక్షణపై బాధ్యతా భావం పెంపొందించారు.

"మన వారసత్వం -- మన బాధ్యత, మన సంస్కృతి -- మన గర్వం" అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులను అరకు ప్రాంతంలోని ప్రకృతి, సాంస్కృతిక మరియు గిరిజన వారసత్వంతో అనుసంధానించడంలో దోహదపడింది.

పర్యాటక ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలు యువతలో పర్యాటక అవగాహనను పెంపొందించడంతో పాటు, స్థిరమైన పర్యాటక అభివృద్ధి మరియు వారసత్వ పరిరక్షణకు దోహదపడతాయని అధికారులు తెలిపారు.

జారీ చేసినవారు

జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ ఓ )

అల్లూరి సీతారామరాజు జిల్లా

# ముదిరాజ్ అభ్యర్థులకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలి

**•గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ముదిరాజ్ సమాజానికి తగిన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ । సెప్టెంబర్ 30**




త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో ముదిరాజ్ సమాజానికి తగిన ప్రాధాన్యత కల్పిస్తూ, అర్హులైన ముదిరాజ్ అభ్యర్థులకు కార్పొరేటర్ టికెట్లు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గం కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, గత ఎన్నికల్లో ముదిరాజ్ సమాజం కీలక పాత్ర పోషించిందని వారు తెలిపారు. అయినప్పటికీ రాజకీయ ప్రాతినిధ్యం ఆశించిన స్థాయిలో లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు ముదిరాజ్ సమాజాన్ని గుర్తించి, కార్పొరేటర్ టికెట్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ముదిరాజ్ సమాజానికి న్యాయం జరిగేలా రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ మల్కాజిగిరి నియోజకవర్గం అధ్యక్షులు ఈట లక్ష్మి నారాయణ ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ





**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

దేవరకొండ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ తనిఖీ చేశారు, హాజరు, పరిశుభ్రతపై కఠిన ఆదేశాలు జారీ చేశారు, పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సేవలు మరియు పరిపాలనా పనితీరును సమీక్షించారు. ఈ తనిఖీలో భాగంగా, సబ్ కలెక్టర్ అవుట్‌పేషెంట్ (ఓపి), ఎమర్జెన్సీ పేషెంట్ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రిలోని వివిధ వార్డులను సందర్శించి, రోగులకు అందుతున్న వైద్యం, చికిత్స నాణ్యత మరియు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారంపై నేరుగా వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం, ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సబ్ కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. వైద్యులందరూ విధులకు ఖచ్చితంగా సమయపాలన పాటించేలా చూడాలని, ఆసుపత్రిలోని అన్ని వార్డులలో పారిశుధ్యం మరియు పరిశుభ్రత ప్రమాణాలను అత్యున్నతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

# జైపూర్ మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గా కాసిపేట సతీష్ ఎన్నిక,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 30:**



జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా జైపూర్ మండలం నర్సింగాపూర్ (ఎస్) గ్రామానికి చెందిన కాసిపేట సతీష్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా కాసిపేట సతీష్, మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, చెన్నూరు శాసనసభ్యులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డ వంశీకృష్ణ, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్ కు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు, జైపూర్ మండలంలోని 20 గ్రామపంచాయతీలలో ఎస్సీ సెల్ విభాగాలను బలోపేతం చేస్తామని, ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కృషి చేయడానికి ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు

## గౌతమ్ నగర్ డివిజన్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం -- అర్హులందరూ నూతన కార్డులు పొందాలి**

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ । సెప్టెంబర్ 30**





గౌతమ్ నగర్ డివిజన్‌లోని జ్యోతి నగర్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలందరూ తమ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను తప్పనిసరిగా స్వీకరించాలని కోరారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు సక్రమంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన తాసిల్దార్ కు సన్మానం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 30.**



పినపాక మండల నూతన తహసీల్దార్‌గా అప్క రమేష్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంపెల్లి సంతోష్, ప్రెస్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా, రెవెన్యూ శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. నూతన తహసీల్దార్ అప్క రమేష్ స్పందిస్తూ ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రెస్ క్లబ్ సహకారం తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు నిమ్మ లింగా రెడ్డి, కన్నె రమేష్, కోటేశ్వరరావు సభ్యులు పాల్గొన్నారు.

## ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 30;**




మాచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో 6వ వార్డుకు చెందిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఐడికార్డ్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని నాయకులకు, కార్యకర్తలకు ఐడికార్డ్ లను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో పిఆర్కే ముచ్చటించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ, ప్రజల్లోకి పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతంగా తీసుకెళ్ళడం వంటి అంశాలపై వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డుకు చెందిన పార్టీ నాయకులు బూదాల మరియమ్మ, బొల్లెద్దుల సందీప్ తోపాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బకులూరు గ్రామంలో ఉన్న రంగురాళ్ల క్వారీని తక్షణమే రద్దు చేయాలి.

- రంగురాళ్ల కుంభకోణంపై సిబిఐ విచారణ జరపాలి.
- హైకోర్టు ఆదేశాల మేరకు పోలవరం ప్రాజెక్టు ఆపాలి.
- పెసా గ్రామసభ తీర్మానాలు తక్షణమే ఆమోదించి అమలు చేయాలి.
- కాకినాడ జిల్లాలోల గల ఆదివాసీలకు 5 వ షెడ్యూల్ ఫలాలు అందించాలి.
- నిజమైన కొండదొర తెగకు చెందిన ఆదివాసీలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలి.
- ఏపీ ఆదివాసీ జేఏసీ,ఆదివాసీ మహాసభ డిమాండ్.





ఈరోజు తూర్పుగోదావరి జిల్లా,రాజమహేంద్రవరంలోని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ...అల్లూరి సీతారామరాజు జిల్లా,కొయ్యూరు మండలం,బకులూరు గ్రామంలో ఉన్న రంగురాళ్ల క్వారీని తక్షణమే నిలుపుదల చేయాలని,రంగురాళ్ల కుంభకోణంపై సిబిఐ ఎంక్వైరీ నిర్వహించాలని,పోలవరం జాతీయ ప్రాజెక్టులో నిర్వాసితులందరికీ కొత్త భూసేకరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్,భూములు,ఇండ్ల నష్టపరిహారం పూర్తిగా చెల్లించే వరకు మరియు శాస్త్రీయ సమగ్ర పునరావాసం కల్పించే అంతవరకు 276 ఆదివాసీల గ్రామాల నిర్వాసితులను తొలగించరాదని,ఆర్ అండ్ ఆర్ పూర్తయ్యేంతవరకు ప్రాజెక్టు నిర్మాణాలలో నీటిని నిలవ చేసే విధంగా నిర్మాణాలు చేపట్టరాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 2007 సంవత్సరంలో ఆదేశాలు జారీ చేసింది.కొత్త భూసేకరణ చట్టంలో 6 నెలలు ముందుగా నిర్వాసితులను తరలించిన తర్వాతే నీటి నిర్మాణ ప్రాజెక్టులు చేపట్టాలని పేర్కొన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టు తీర్పులను ధిక్కరించాయన్నారు.కాకినాడ జిల్లాలో గల రంపచోడవరం ఐటీడీఏ సబ్ ప్లాన్ సుమారు 43 ఆదివాసీ గ్రామాలకు 5వ షెడ్యూల్డ్ ఫలాలు అందించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశించింది.హైకోర్టు ఆదేశాలను పాటించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆదివాసీలు జీవించే హక్కును కాపాడాలని,ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం ప్రభుత్వం కేటాయించిన నిధులన్నీ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కోసం మాత్రమే వినియోగించాలని నిజమైన కొండ దొరలకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని,పోలవరం నిర్వాసితులకు ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేయాలని,పెసా గ్రామసభ తీర్మానాలు తక్షణమే ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ మహాసభ లీగల్ అడ్వైజర్ ఐనపురపు సూర్యనారాయణ, ఆదోస మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి మడకం బంగారు బాబు,ఆదివాసి మహాసభ జిల్లా అధ్యక్షులు జి.నాగేశ్వరరావు,ఏపీ ఆదివాసీ జేఏసీ జిల్లా కార్యదర్శి గంపా నాగరాజు,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు,కారం రామన్న దొర,మూలెం బుచ్చిరాజు దొర,ఈక రాంబాబు దొర,పూనెం విష్ణు,కోనపర్తి అర్జున్,రమేష్,గంగాభవాని,చిన్నబ్బాయి,చిన్న బాబు,దేవుడు,నాగరాజు,పద్మ,ఊహ,బుజ్జియ్య,వెంకటరత్నం,సతీష్,పి.చిట్టి బాబు,పాండవులు మొదలైన వారు పాల్గొన్నారు

## ఉమాకు కాంగ్రెస్ ఎస్సీ సెల్‌లో కీలక పదవి

### జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా నియమించిన గద్దల రమేష్




కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ స్పోక్స్‌పర్సన్‌గా విద్యావేత్త నకిరేకంటి ఉమా నియమితులయ్యారు. టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం పాల్వంచలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువ నాయకత్వం కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. పార్టీ పట్ల నకిరేకంటి ఉమా చూపుతున్న అంకితభావం, చురుకైన సేవలను గుర్తించి జిల్లా స్పోక్స్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. జిల్లాలో ఎస్సీ వర్గాల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి ఉమా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధ్యతలు స్వీకరించిన నకిరేకంటి ఉమా మాట్లాడుతూ.. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గద్దల రమేష్‌తో పాటు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారం, సామాజిక అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా జనరల్ సెక్రటరీ ధార చిరంజీవి, పాల్వంచ టౌన్ అధ్యక్షుడు గోలి సదాశివ, బిల్లా సుజిత్, బొల్లెపోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూర్య--సేతు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఏఈ వేణుగోపాల్.

జన సముద్రం న్యూస్ ,పినపాక నియోజకవర్గం ప్రతినిధి,



సెప్టెంబర్ 30.

గృహ విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వినియోగం, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సౌకర్యాలపై అవగాహన కల్పించేందుకు "సూర్య--సేతు" పథకాన్ని ప్రారంభించినట్లు పినపాక ఏఈ వేణుగోపాల్
తెలిపారు. పినపాక మండలం, ఈ బయ్యారంలో గల సబ్ స్టేషన్ వద్ద మాట్లాడారు. పీఎం సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజన కింద అర్హులైన వినియోగదారులకు 1 కిలోవాట్‌కు రూ.30 వేల వరకు, 2 కిలోవాట్లకు రూ.60 వేల వరకు, 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్టంగా రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ అందుతుందని వివరించారు.భద్రాచలం డివిజన్ కార్యాలయంలో అక్టోబర్ 1, 2 తేదీల్లో, మణుగూరు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో అక్టోబర్ 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సూర్య--సేతు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోలార్ వెండర్లు, బ్యాంకు లీడ్ మేనేజర్లు పాల్గొని సౌర విద్యుత్ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు, సబ్సిడీ, రుణ సౌకర్యాలపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తారని చెప్పారు. అర్హులైన వినియోగదారులకు అక్కడికక్కడే స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కూడా ఉంటుందన్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పినపాక ఏఈ వేణుగోపాల్ కోరారు.

## అంటరానితనం, కుల వ్యవక్షను నిర్మూలించుటయే పౌరహక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం : డాక్టర్ కుక్కమూడి ప్రసాద్

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, సెప్టెంబర్ 30;




సమాజంలో అంటరానితనం, కుల వివక్షను నిర్మూలించుటయే పౌర హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు
డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామం నందు ఎస్సీ కాలనీలో దుర్గి తహాశీల్దార్ ఆదేశాల దుర్గి సీనియర్ అసిస్టెంట్ ఎన్. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో కల్పించిన పౌర హక్కుల పై చట్టాలపై ప్రతి ఒక్కరు ఒక్కరు అవగాహన పెంచుకొని ఆత్మగౌరవంతో జీవించాలని ,పౌర హక్కుల పై చట్టాలపై ఆయన అవగాహన కల్పించారు.

ముటుకూరు వీఆర్వో గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. హక్కులతో పాటు ప్రతి మనిషి బాధ్యతగా కలిగి ఉండాలని సామాజిక స్పృహ కలిగి ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

ముటుకూరు ఏ ఈ ఎల్ సి పాస్టర్ కటికల యేసుదానం పౌరుహక్కులపై మాట్లాడారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ఎస్సీ కాలనీ ప్రజలు డ్రైనేజీ వీధిలైట్లు సిసి రోడ్లు పలు సమస్యలను సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా వారు నోట్ చేసుకొని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ ప్రజలు, మాచర్ల సామేలు, మాచర్ల ఇశ్రాయేలు, పులిమేల నాగయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆధ్యాత్మిక అనుభూతి

- మెంటేవారి తోటలో అన్న సమారాధనను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం సెప్టెంబర్ 30
జనసముద్రం ప్రతినిధి



గణనాథుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఎంతో గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుందని, భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మెంటేవారి తోటలోని వండర్ కిడ్స్ స్కూల్ దగ్గర వరసిద్ధి వినాయక చవితి 24వ వార్షిక మహోత్సవంలో భాగంగా బుధవారం మెంటేవారి యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ముందుగా మహా నివేదనకు హారతులు అన్న సమారాధనను ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. విఘ్నాలను తొలగించి, సన్మార్గాన్ని చూపే గణనాథుడి అనుగ్రహం ప్రతిఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు, టిడిపి రాష్ట్ర మాజీ కోశాధికారి మెంటే పార్థసారధి మాట్లాడుతూ
గణపతి జ్ఞానం, వివేకం, విజయానికి ప్రతీక అని, ఏ శుభకార్యాన్నైనా విఘ్నేశ్వరుడి పూజతో ప్రారంభించడం మన సంస్కృతి, సంప్రదాయంలో భాగమన్నారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## నిరుపేద మహిళ తుంటి మార్పిడి చికిత్సకు రూ.లక్ష ఎల్.ఓ.సి అందజేత

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు



జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 1,2026

కాగజ్‌నగర్: నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ తుంటి మార్పిడి శస్త్రచికిత్సకు ఆర్థిక భరోసా లభించింది. బెజ్జూర్ మండలం రెబ్బెన గ్రామానికి చెందిన మడే వనితకు హైదరాబాద్‌లోని ప్రముఖ నిమ్స్ ఆసుపత్రిలో తుంటి మార్పిడి శస్త్రచికిత్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1 లక్ష లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) ను సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు అందజేశారు.ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు ఈ ఎల్.ఓ.సి ను వనిత భర్త గణేశ్ కు అందించి, చికిత్సకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వివరించారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోవడం కష్టంగా ఉన్న సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లభించిన ఈ సహాయం కుటుంబానికి కొంత ఊరటనిచ్చింది.ఈ సందర్భంగా వనిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వ సహాయాన్ని అందిపుచ్చుకునేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## బీచ్ రోడ్ లో రోడ్ ప్రమాదం

### ఘటనాస్థలం లో బాలుడి మృతి

మొగల్తూరు సెప్టెంబర్ 30 జన సముద్రం



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ కు వెళ్లి పర్యటన ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తుండగా మోటార్ సైకిల్ పై కొత్తోట గ్రామానికి చెందిన బర్రె త్రిమూర్తులు మోటార్ సైకిల్ పై వస్తుండగా బుధవారం మధ్యాహ్నం ఎదురుగా అతివేగంతో వచ్చిన వ్యాన్ ఢీకొనడంతో ఒక బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి బలమైన గాయాలు తగిలినట్లు స్థానికులు తెలిపారు. గాయాలు తగిలిన ముగ్గురికి స్థానికులు సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రికి వైద్య సహాయాన్ని అందించేందుకు సహకరించారు. ఈ సంఘటనపై మొగల్తూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జరిగిన ప్రమాదం పై తగిన సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిసింది.

## తడి చెత్త పొడి చెత్త నిర్వహణపై ఆరా తీస్తున్న జిల్లా అధికారి వెంకటలక్ష్మి

మొగల్తూరు సెప్టెంబర్ 30 జనసముద్రం



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామపంచాయతీ నందు చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద వర్మీ కంపోస్ట్ తయారీ ప్రాసెస్ పై మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి అధ్యక్షతన మండలంలోని గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారులు అందరికీ అవగాహన నిమిత్తం శిక్షణ ఏర్పాటు చేశారు. ఈ సమావేశమునకు జిల్లా స్వర్ణ గ్రామము స్వర్ణ వార్డు అధికారి అడపా వెంకటలక్ష్మి హాజరయ్యి తడి చెత్త పొడి చెత్త నాడా పిట్స్ వర్మీ కంపోస్ట్ తయారీ బిన్ బ్యాగ్ సిస్టం మీద అవగాహన కల్పించి గ్రామంలో ప్రజలకు కూడా డస్ట్ బిన్ బ్యాగ్ పై అవగాహన కల్పించి ఉన్నారు. సదర్ కార్యక్రమానికి డిప్యూటీ ఎంపీడీవో మేడిది నవీన్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో జి.ఎస్. డబ్ల్యు ఎస్ నూకల వెంకటకృష్ణ సూర్యనారాయణ, మొగల్తూరు మండల స్థాయిలో గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులు హాజరైనారు.

## నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 30;



నేడు అనగా 1.10.2026 గురువారం ఉదయం 9గం.లకు మాచర్ల పట్టణంలో హెచ్ ఏ ఎమ్ పథకం ద్వారా చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో,
ఉదయం 9.30ని.లకు మాచర్ల మండలం లోని అచ్చమ్మకుంట గ్రామంలో నూతన పశు వైద్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొంటారు.

## పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా గురు ప్రసాద్ నియామకం



మాడేబోయిన గురు ప్రసాద్,
పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 30;**
పల్నాడు జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన మాడెబోయిన గురు ప్రసాద్ ని నియమిస్తున్నట్టు రాష్ట్ర అధ్యక్షులు చప్పిడి కృష్ణ మోహన్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్బంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు యువత అధ్యక్షులుగా పని చేసిన నాకు అధ్యక్షులుగా నియమించిన కృష్ణ మోహన్ ముదిరాజ్ కి ధన్యవాదములు తెలుపుతూ, ప్రభుత్వం ముదిరాజ్ కులానికి త్వరగా కార్పొరేషన్ ఏర్పాటు చెయ్యాలని, తద్వారా ముదిరాజ్ కులస్తులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

## మండవ - మాచర్ల ప్రీమియర్ లీగ్ లో ఉత్కంఠభరిత ఆరంభం





**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 30**
మాచర్ల: మండవ మాచర్ల ప్రీమియర్ లీగ్ లో భాగంగా బుధవారం రోజు జరిగిన తొలి 20-20 క్రికెట్ మ్యాచ్ లో ఓల్డ్ టౌన్ లైన్స్ జట్టు 5 పరుగుల తేడాతో విజయం సాధించింది.
వెల్దుర్తి వారియర్స్ తో జరిగిన ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన వెల్దుర్తి వారియర్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన ఓల్డ్ టౌన్ లైన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. అనంతరం 152 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెల్దుర్తి వారియర్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 146 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఓల్డ్ టౌన్ లైన్స్ 5 పరుగుల తేడాతో విజయం సాధించింది.
ఈ మ్యాచ్ లో బ్యాటింగ్ లోనూ, బౌలింగ్ లోనూ అద్భుతంగా రాణించిన ఎర్రబ్బాయికి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. మాచర్ల పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జలీల్ గారి చేతుల మీదుగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతిని ప్రధానం చేశారు.

## రాజేంద్రపాలెం పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 30**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అడిషనల్ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రతాప్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ జగదీష్ నాయక్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
అనంతరం ఆసుపత్రిలోని వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.పీహెచ్‌సీకి వచ్చే గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, వారి ఆరోగ్య పరిస్థితులపై సిబ్బందిని ఆరా తీశారు. అలాగే 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని తనిఖీ చేసి, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు.ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా, నిరంతరాయంగా అందేలా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని డాక్టర్ ప్రతాప్ సూచించారు. ఈ తనిఖీలో డాక్టర్ జగదీష్ నాయక్, సీహెచ్‌ఓ ప్రశాంత్ కుమార్, ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ కిషోర్ కుమార్‌తో పాటు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల పౌష్టికాహారానికి భద్రత ఏది..?



**- డీఈఓ సుబ్రహ్మణ్యంను తక్షణమే సస్పెండ్ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**
అన్నమయ్య జిల్లా విద్యాశాఖలో డీఈఓ సుబ్రహ్మణ్యంపై వస్తున్న అవినీతి, అక్రమాల ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. అంకన్న, ఏఐఎస్‌బీ జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్, పీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి కొమ్మలపాటి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. బుధవారం రాయచోటిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో మాట్లాడుతూ..
ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు అందించాల్సిన కోడిగుడ్లు, చిక్కీల సరఫరా, పంపిణీలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వచ్చినప్పటికీ, సెప్టెంబర్ 19 నుంచి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం అధికారులనిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శించారు.
పేద విద్యార్థుల పౌష్టికాహార పథకంలో అక్రమాల ఆరోపణలపై జిల్లా కలెక్టర్ తక్షణమే జోక్యం చేసుకొని నిష్పక్షపాతంగా ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని, విచారణ పూర్తయ్యే వరకు డీఈఓ సుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులైన డీఈవో సుబ్రహ్మణ్యం ను శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, దుర్వినియోగమైన ప్రభుత్వ నిధులను తిరిగి రాబట్టాలని కోరారు.
జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

## 9వ జాతీయ పోషణ మాసం ( అంగన్వాడీ ఉత్సవం)
## 2026 మరియు సేవ సంకల్ప్ అభియాన్





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం,సెప్టెంబర్ 30:**
ముదినేపల్లి మండలం లోని పెయ్యేరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ముదినేపల్లి మండల బీజేపీ నాయకులు సందర్శించి, అక్కడ టీచర్ బండి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక విద్య ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా తల్లులు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణతో పాటు బాలల సమగ్ర అభివృద్ధికి అందిస్తున్న సేవల ప్రాధాన్యతను వివరించారు.
అనంతరం చిన్నారుల పోషణ, విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అంగన్వాడీ టీచర్లను బండి పద్మ ని, కె.వి.నాగలక్ష్మి ని,ఆయమ్మ ఎస్.జ్యోతి ని ముదినేపల్లి మండల బీజేపీ నాయకులు సన్మానించి, వారి సేవలను అభినందించారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది,గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు.
అదేవిధంగా బిజెపి నాయకులు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ,మండల అధ్యక్షులు సత్యవోలు నాగలక్ష్మి, అడుసుమిల్లి సాయి,రెడ్డి నాగలక్ష్మి, వలిశెట్టి నాగజ్యోతి, వత్తుమిల్లి ప్రసాద్,చిట్టూరి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ వార్డు లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం
## పాల్గొన్న సాతులూరి కుమార్







**జనసముద్రంన్యూస్,**
**పల్నాడు జిల్లా,మాచర్ల, సెప్టెంబర్ 30;**
మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 9వ వార్డులో "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.
. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు వాటినీ అమలు చేయడంలో సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తామని స్పష్టంగా ప్రజలకు తెలియజేయడమైనది.
ముఖ్యంగా ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన తర్వాత డబుల్ ఇంజన్ వేగంతో మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ, శంకర్ నాయక్, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు 9వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి
## ఎన్నికల సంఘం తీరుపై డాక్టర్ షేక్ మహబూబ్ వలి విమర్శలు





**మార్కాపురం, సెప్టెంబర్ 30( జన సముద్రం న్యూస్)**
ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియ, ఓటర్ల జాబితాల సవరణపై ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రశ్నలు లేవనెత్తాల్సిన అవసరం ఉందన్నారు.
మార్కాపురం పట్టణ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశానికి సీపీఐ రాష్ట్ర నాయకులు ఆదే నాసరయ్య అధ్యక్షత వహించారు.
డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ.. 2025లో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ప్రక్రియలో అవకతవకలు, ఓటర్ల జాబితాలో అక్రమ మార్పులపై పలు ఆరోపణలు చేశారని తెలిపారు. ఎన్నికల సంఘం మాత్రం ఇలాంటి ఆరోపణలను నిరాధారమైనవిగా పేర్కొన్న విషయం కూడా ఉంది.
ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కూడా ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయని, ఓటర్ల పేర్ల తొలగింపుపై సమగ్ర వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్ఐఆర్‌కు సంబంధించి ఎన్నికల సంఘం నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్ల మధ్య అభిప్రాయ భేదాలపై కూడా ఇటీవల వార్తలు వెలువడ్డాయని తెలిపారు.
2023లో ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి తీసుకొచ్చిన చట్టంపై కూడా డాక్టర్ వలి విమర్శలు చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియలో మార్పులు చేసి కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవస్థను మార్చారని ఆయన ఆరోపించారు.
ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని, ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా చూడాలని ఆయన కోరారు.
అక్టోబర్1నఒంగోలులో,అక్టోబర్2నమార్కాపురంలో కాంగ్రెస్ పార్టీ, వామపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న శాంతియుత నిరసన కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి పిలుపునిచ్చారు.
సమావేశంలో పాల్గొన్నవారు: సీపీఐ రాష్ట్ర నాయకులు ఆదే నాసరయ్య, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దగ్గుబాటి సోమయ్య, సీపీఐ మార్కాపురం సెక్రటరీ షేక్ ఖాసిం, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, రఫీ, షేక్ నాగూర్ మీరావాలి తదితరులు.

## పల్నాడులో క్రీడా వైభవం వెల్లివిరియాలి..!

**- యువత కోసం మండవ సేవలు స్ఫూర్తిదాయకం..!**
**- ఎం పి ఎల్ క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో జూలకంటి**







**జన సముద్రం న్యూస్ ,**
**పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 30**
వెనుకబడిన పల్నాడులో క్రీడా వైభవం వెల్లివిరియాలి అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఉద్ఘాటించారు. బుధవారం స్థానిక ఎస్ కే బి ఆర్ కళాశాల క్రీడా మైదానంలో మండవ మాచర్ల ప్రిమియమ్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి టోర్నీ మొదటి మ్యాచ్ ను ప్రారంభించారు. యువత కోసం జాతీయ స్థాయి ప్రమాణాలతో క్రికెట్ లీగ్ ను నిర్వహించడంపట్లమండవ రవిని అభినందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..,
యువతలో క్రీడా స్ఫూర్తి నింపేలా క్రికెట్ పోటీలు నిర్వహిచడం అభినందనీయమన్నారు. పట్టుదల, దీక్ష, కఠోర శ్రమలతో పడిలేచే కెరటాలాంటి క్రీడాకారుల ప్రయాణం ఏదో ఒక రోజు విజయ తీరాన్ని చేర్చుతుందని సూచించారు. క్రీడల్లో రాణించి, పతకాలను సాధించిన క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం గౌరవించి మెగా డీఎస్సీ లో ఉద్యోగాలు అందిస్తే.., వారిని వైసీపీ నాయకులు, జగన్ రెడ్డి ఘోరంగా దూషించి, అవమానిస్తున్నారని మండిపడ్డారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా వందల కోట్లు కొల్లగొట్టిన జగన్ రెడ్డికేం తెలుసు క్రీడాకారుల విలువ అని ఎద్దేవా చేశారు. వెనుకబడి మాచర్ల నియోజకవర్గంలో ఉన్న యువత కోసం అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్న మండవ రవికి తన వంతు సహాయసహకారులు ఎప్పుడూ ఉంటాయన్నారు. త్వరలో క్రీడాకారులు కోసం క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని, స్థల పరిశీలన జరుగుతోందన్నారు. అలానే తన సొంత ఖర్చులతో క్రికెటర్లు నెట్ ప్రాక్టీస్ కు వసతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు వెంకటరామిరెడ్డి, టీడీపీ పట్టణాధ్యక్షులు కొమెర దుర్గారావు, మదార్ సాహెబ్, టోర్నీ ఆర్గనైజింగ్ టీమ్ అన్వర్ బాషా, క్రాంతి కుమార్, చిన్ని, కేపీచారి, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎంపీ వేమిరెడ్డి టీఆర్ఆర్ కళాశాలకు 40 ఫ్యాన్లు

**యువత భవితకు భరోసా కార్యక్రమంలో ఇచ్చిన హామీని రెండు రోజుల్లో నెరవేర్చిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**
**వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా టీఆర్ఆర్ కళాశాల హాస్టల్‌కు 40 సీలింగ్ ఫ్యాన్ల అందజేత**
**విద్యార్థుల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించడంపై ఎంపీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు, కళాశాల యాజమాన్యం**





**నెల్లూరు, సెప్టెంబర్ 30, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాల వసతి గృహంలో విద్యార్థులు ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో విద్యార్థిని తన సమస్యను ఎంపీ దృష్టికి తీసుకురాగా, 40 ఫ్యాన్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం తన సొంత వీపీఆర్ ఫౌండేషన్ తరఫున 40 సీలింగ్ ఫ్యాన్లను కళాశాలకు పంపించారు. విద్యార్థుల అవసరాన్ని గుర్తించి వెంటనే స్పందించి సహాయం అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి విద్యార్థులు, కళాశాల యాజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
విద్యార్థుల సమస్యలకు వెంటనే స్పందించిన ఎంపీ
సెప్టెంబరు 28న సోమవారం కందుకూరు పట్టణంలోని టీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో 'యువత భవితకు భరోసా' కార్యక్రమాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు, సందేహాలను తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు, విద్య, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులు తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ క్రమంలో కళాశాల వసతి గృహంలో ఫ్యాన్లు లేకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందిని ఒక విద్యార్థిని ఎంపీ దృష్టికి తీసుకొచ్చింది. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కారం చూపడంలో భాగంగా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా కళాశాలకు 40 ఫ్యాన్లు అందించారు.

# కోవూరులో టీడీపీ కుటుంబంలోకి 74 మంది.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి  ఆధ్వర్యంలో చేరిక

**- నీటి సంఘం అధ్యక్షులు ఆదాల శివారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ కండువాలు కప్పుకున్న 74 మంది**



నెల్లూరు, సెప్టెంబర్ 30, జనసముద్రం జిల్లా ప్రతి నిధి.
స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కోవూరు మండలంలో రాజకీయంగా కీలక పరిణామం చోటుచేసుకుంది. వైసీపీకి చెందిన పలువురు కీలక నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధవారం ఉదయం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో పాటూరు గ్రామ పంచాయతీకి చెందిన దాదాపు 74 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. నీటి సంఘం అధ్యక్షులు ఆదాల శివారెడ్డి ఆధ్వర్యంలో పాటూరు ఎస్టీ కాలనీ, కామాక్షి కాలనీ, ఎస్సీ కాలనీ, కొత్త కాలనీలకు చెందిన వారు టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
కోవూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణకు ఈ చేరికలు నిదర్శనమని ప్రశాంతి రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు టీడీపీ వైపు వస్తున్నారని పేర్కొన్నారు. పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో టీడీపీలో చేరడం పట్ల ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వారిని అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలిపారు.
నీటి సంఘం అధ్యక్షులు ఆదాల శివారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ చేరిక కార్యక్రమంలో అంకం శ్రీనివాసులు, పోట్ల ప్రసాదు, పోట్ల రాధ, వంగపాటి వేణు, కమలాకర్ తదితరులతో పాటు దాదాపు 74 మంది టీడీపీలో చేరారు.

# కుసుమ సాగులో మెలకువలపై రైతులకు శిక్షణ



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 30
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతులకు కుసుమ పంట సాగులో పాటించాల్సిన మెలకువలపై శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి పి. శివరామ ప్రసాద్ మాట్లాడుతూ రబీ సీజన్‌కు మండలానికి 50 ఎకరాలకు సరిపడా కుసుమ విత్తనాలను కేటాయించినట్లు తెలిపారు. కుసుమ పంట సాగుతో కలిగే ప్రయోజనాలు, అధిక దిగుబడుల కోసం పాటించాల్సిన సాగు పద్ధతులను రైతులకు వివరించారు.కుసుమ సాగు విధానాన్ని వీడియో ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే వేరుశనగ, మినుము విత్తనాలు అవసరమైన రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ అధికారిణి లోవ లక్ష్మి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ (వెలగలపాలెం), నారాయణమూర్తి (శరభన్నపాలెం), గొడ్డేటి మహేష్, త్రిమూర్తులు, కొండబాబు, మంగదేవి, వెంకటేశ్వర్లు, కితాబు, సరమండ, దద్దుగులు తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్లుకు భూమి పూజ

**– పశుపోషణకు ఊతమిచ్చేలా పల్లె పండుగ3.0: చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , ఎమ్మెల్యే అరవ శ్రీధర్**



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 30
ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం
పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామం సమీపంలో పల్లె పండుగ3.0లో భాగంగా ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామంలో రెండు చోట్ల పశువుల షెడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. వి.బి.జి. రామ్‌జీ నిధులతో చేపట్టనున్న ఈ పనులను రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి , రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పశుపోషణను ప్రోత్సహించేందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పశువులకు మెరుగైన వసతులు కల్పించడం ద్వారా పశుపోషకులకు ప్రయోజనం చేకూరడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడుతుందని పేర్కొన్నారు.
పల్లె పండుగ3.0 ద్వారా గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.
కార్యక్రమంలో జల వనరుల యాజమాన్య సంస్థ, అధికారులు, మండల అభివృద్ధి అధికారి బృందం విశ్రాంత రెవెన్యూ అధికారి ముక్కా.చంగల్ మనోహర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు వాసు దేవ రెడ్డి , రమేష్ నాయుడు, ముక్కా వారి పల్లె మాజీ సర్పంచ్ ఎర్రబాపు రవి శంకర రెడ్డి, జగ్గా, శేఖర్ రెడ్డి, పాపిరెడ్డి పల్లె బీసీ నాయకులు అడ్వకేట్ అలసాని శ్రీనివాసులు యాదవ్, యువ నాయకులు పిండిబోయిన.వినోద్,పిండి బోయిన. వెంకటసుబ్బయ్య శివయ్య నాయుడు కాకర్ల వారి పల్లె నాయకులు శివయ్య నాయుడు,కార్యకర్తలు, ఎక్కంటి. వెంకటయ్య, ఎక్కంటి ప్రతాప్, ఎక్కంటి శ్రీనివాసులు, ఎక్కంటి.శివయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై మునికూడలిలో పంచాయతీరాజ్ అధికారుల వర్క్‌షాప్



తూర్పుగోదావరి/ సీతానగరం/
సెప్టెంబర్ 30/జనసముద్రం న్యూస్ :
2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, మ్యాజిక్ డ్రైన్స్ నిర్వహణ మరియు ప్రణాళికల రూపకల్పనపై మునికూడలి గ్రామం మరియు మోడల్ పుష్కర్ ఘాట్ వద్ద బుధవారం పంచాయతీరాజ్ అధికారుల వర్క్‌షాప్ నిర్వహించారు. ఎంపీడీవో ఎం. భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం జిల్లాల పరిధిలోని డిడిఓలు, డిపిఓలు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవో లు మరియు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు.
ఈ వర్క్‌షాప్‌లో పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ సుధాకర్, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, జెడి రామ్‌నాథ్‌రెడ్డి, సిక్యుసి-ఒ గోపీచంద్, పుష్కరాల నోడల్ ఆఫీసర్ నరేష్ కుమార్ మరియు వి బి జి ఎస్ రామ్‌జీ సిబ్బంది పాల్గొని, పుష్కరాల ఘాట్ల అభివృద్ధి, మురుగునీటి నిర్వహణపై అధికారులకు తగిన దిశానిర్దేశం చేశారు.

# మైనర్లకు సామాజిక మాధ్యమాల్లో చట్టపరమైన రక్షణల కోసం సుప్రీంకోర్టు చర్యను స్వాగతించిన సి ఆర్ ఏ ఎఫ్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 30.
సామాజిక మాధ్యమ వేదికలు మరియు ఇతర డిజిటల్ మధ్యవర్తులు మైనర్లకు సంబంధించిన భారతీయ చట్టాలను కచ్చితంగా పాటించేలా చట్టబద్ధమైన నిబంధనలను రూపొందించే అవకాశాన్ని పరిశీలించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సుప్రీంకోర్టు చేసిన సూచనను చైల్డ్ రైట్స్ అడ్వకసీఫౌండేషన్ ఒక ప్రకటనలో స్వాగతించింది.
ఇందులో భాగంగా, ఇటువంటి వేదికలతో స్వతంత్రంగా ఒప్పందాలు చేసుకోవడానికి 18 సంవత్సరాల వయస్సు పరిమితికి సంబంధించిన నిబంధనను కూడా పరిశీలించాలని కోర్టు సూచించడం ఎంతో కీలకమని సంస్థ పేర్కొంది.ప్రస్తుత డిజిటల్ యుగంలో పిల్లలు సామాజిక మాధ్యమాల్లో గడుపుతున్న సమయం క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ లైంగిక దోపిడీ, గ్రూమింగ్, అక్రమ రవాణా, సెక్స్టార్షన్ మరియు సైబర్ వేధింపుల వంటి ముప్పుల బారిన మైనర్లు పడుతున్నారని, ఈ పరిణామం ఆన్‌లైన్‌లో బాలల రక్షణపై విస్తృత ప్రభావాన్ని చూపగలదని సి ఆర్ ఏ ఎఫ్ తెలిపింది.పిల్లలు డిజిటల్ వేదికలను సురక్షితంగా ఉపయోగించేందుకు మరింత బలమైన రక్షణ చర్యలు కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' సంస్థకు ఏలూరు జిల్లాలో బాలల రక్షణ కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సి ఆర్ ఏ ఎఫ్ భాగస్వామ్య సంస్థగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ డైరెక్టర్ డా. పి. ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ... "నేటి పిల్లలు తమ జీవితంలో గణనీయమైన సమయాన్ని ఆన్‌లైన్‌లో గడుపుతున్నారు.
అయితే, అందులో ఉన్న ప్రమాదాలను వారు పూర్తిగా అర్థం చేసుకోలేకపోతున్నారు. సామాజిక మాధ్యమాలను అధికంగా మరియు పర్యవేక్షణ లేకుండా ఉపయోగించడం వల్ల పిల్లలు గ్రూమింగ్, లైంగిక వేధింపులు మరియు ఇతర రకాల దోపిడీలకు గురవుతున్న పరిస్థితులను మేము చూస్తున్నాం. ఈ ప్రమాదాలు కేవలం తెరపైనే పరిమితం కాకుండా, పిల్లలను లక్ష్యంగా చేసుకుని, వారిని ప్రభావిత చేసి, చివరకు లైంగిక దోపిడీ మరియు అక్రమ రవాణాకు సంబంధించిన తీవ్రమైన పరిస్థితుల్లోకి నెట్టే అవకాశం ఉంది. అందుకే డిజిటల్ వేదికలకు మరింత బలమైన రక్షణ చర్యలు మరియు జవాబుదారీతనం అత్యవసరం," అని ఆందోళన వ్యక్తం చేశారు.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్ దాఖలు చేసిన పిటిషన్‌లో, ప్రస్తుత చట్టాల ప్రకారం ఇటువంటి ఒప్పందాలు చట్టబద్ధంగా చెల్లుబాటు కానప్పటికీ, మైనర్లు డిజిటల్ వేదికలపై స్వతంత్రంగా ఖాతాలను సృష్టించి నిర్వహించడానికి అనుమతించబడుతున్న అంశంపై తీవ్ర ఆందోళనలు వ్యక్తం చేసింది. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందిస్తూ, ఈ అంశాన్ని పరిశీలిస్తామని కోర్టుకు తెలిపింది.కాగా, 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' సంస్థ దేశవ్యాప్తంగా 782 జిల్లాల్లో సమాజాలు, ప్రభుత్వాలు మరియు చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల అతిపెద్ద నెట్‌వర్క్‌గా ఉంది. పిల్లలకు ఎదురయ్యే ముప్పులను, ముఖ్యంగా డిజిటల్ రంగం నుంచి ఉద్భవిస్తున్న ప్రమాదాలను గుర్తించి, వాటిని నివారించేందుకు ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది.



చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ డైరెక్టర్ డా. పి ఫ్రాన్సిస్ తంబి

# పల్లె పండుగతో నిధులు ప్రవాహం..!

**- మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అడుగులు..!**
**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

జన సముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 30
కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో పల్లెపండుగ కార్యక్రమం ద్వారా వేల కోట్ల నిధులతో రాష్ట్రంలోని గ్రామీణ మౌలిక వసతుల కల్పన జరుగుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ' పథకం నిధులు ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా మౌలిక వసతుల కల్పన, మిని గోకుల షెడ్లు వంటి నిర్మాణాలకు రూ.10 కోట్ల మంజూరు కాగా.., బుధవారం కారంపూడి, దుర్గి మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ముందుగా కారంపూడి బీసీ కాలనీలో రూ. 23 లక్షలు, దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో రూ.20 లక్షలు, మండల పరిధిలోని ఓబులేసునిపల్లె గ్రామంలో రూ.40 లక్షలు, రూ.2 లక్షలు విలువ చేసే మిని గోకులం షెడ్, దుర్గి మండల కేంద్రంలో రూ. 47 లక్షలతో నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు. అనంతరం దుర్గి ఇందిరమ్మ కాలనీ రూ. 50 లక్షలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోలు శ్రీనివాసరెడ్డి, ప్రసాదరావు,
పంచాయతీరాజ్ ఏఈ సత్యానారాయణ, కూటమి పార్టీల నాయకులు నాయకులు పంగులూరు అంజయ్య,పంగులూరిపుల్లయ్య,బొల్నేడిశ్రీనివాసరావు, మునుగోటి సత్యనారాయణ, లింగా బ్రహ్మయ్య, సీతారామాంజనేయులు, గోళ్ల సురేష్ యాదవ్, బాలకృష్ణ, తండా మస్తాన్ వలి, యాగంటి నరేష్, ఉన్నం మహేష్,గోపాల్, సింగు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.







# కొత్తూరులో రూ.1.13 కోట్లతో నాలుగు శ్మశాన వాటికలు







నెల్లూరు, సెప్టెంబర్ 30, జనసముద్రం జిల్లా ప్రతిని ధి.
శ్మశాన వాటికలను ప్రారంభించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు
బీజీఆర్ కోల్ మైనింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సామాజిక బాధ్యత నిధులతో అభివృద్ధి
మనిషి బతికున్నంత కాలం గౌరవంగా జీవించడం ఎంత ముఖ్యమో, చనిపోయిన తర్వాత కూడా గౌరవప్రదంగా సాగనంపడం అంతే ముఖ్యమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఇందుకూరుపేట మండలం, కొత్తూరు పంచాయతీ పరిధిలో బిజీఆర్ కోల్ మైనింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులు మొత్తం రూ.1.13 కోట్లతో వివిధ వర్గాల కోసం అభివృద్ధి చేసిన నాలుగు శ్మశాన వాటికలను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు స్థానిక కూటమి నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ పనుల్లో భాగంగా బీసీల శ్మశాన వాటికను రూ.60 లక్షలతో, ఎస్సీల శ్మశాన వాటికను రూ.25 లక్షలతో, సాధారణ ప్రజల శ్మశాన వాటికను రూ.18 లక్షలతో, ఎస్టీల శ్మశాన వాటికను రూ.10 లక్షలతో తీర్చిదిద్దారు. ఈ రకంగా ప్రతి వర్గానికి సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ శ్మశాన వాటికలను తీర్చిదిద్దిన దాతలు బిజీఆర్ సంస్థను, ఈ కార్యక్రమానికి ప్రోత్సహించిన గునపాటి రమేష్ రెడ్డి దంపతులను వేమిరెడ్డి దంపతులు అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎంపీ, ఎమ్మెల్యే దంపతులు మాట్లాడారు.
ప్రతి గ్రామానికి మౌలిక వసతులు - సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి
ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మా బిబి ట్లాడుతూ, ఎన్నికల ప్రచారం సమయంలో కోవూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తాగునీరు, శ్మశాన వాటికల కొరత తీవ్రంగా ఉందని ప్రజలు తన దృష్టికి తెచ్చారని గుర్తుచేశారు. ఆ రోజు తాను ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే తాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని, ఏ గ్రామంలోనైనా సమస్య వస్తే 24 గంటల్లో మోటార్లు రిపేర్ చేయిస్తున్నామని, ఆలస్యమైతే ట్యాంకర్లతో నీటిని అందిస్తున్నామని తెలిపారు. బిజీఆర్ సంస్థ, దాత రమేష్ గారి సహకారంతో రూ.1.13 కోట్లతో చేపట్టిన ఈ నాలుగు శ్మశాన వాటికల నిర్మాణం చాలామందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు.
ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగవంతం చేశామని, ఈరోజు సాయంత్రం కూడా
బుచ్చిరెడ్డిపాళెంలో రూ.25 లక్షలతో నిర్మించిన శ్మశాన వాటికను ప్రారంభించబోతున్నామని వెల్లడించారు.
అదేవిధంగా స్థానికులు కోరిన సమస్యలపై స్పందిస్తూ, కొత్తూరు బీసీ కాలనీలో డ్రెయిన్స్ నిర్మాణానికి ఇప్పటికే రూ.20 లక్షలు మంజూరు చేశామని, ఒకటి రెండు రోజుల్లో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీబీ జీ రామ్ జీ, హ్యామ్ పథకాల కింద తమ నియోజకవర్గానికి రూ.పది కోట్లు వరకు మంజూరు చేశారని, వీటితో ప్రతి ఊర్లో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన ఎస్టీ గృహాలు, హౌసింగ్ పనులను తిరిగి ప్రారంభించడానికి సీఎం కొత్త జీవో తెచ్చారని, అర్హులైన పేదలందరికీ స్థలాలు, పట్టాలు ఇప్పించేందుకు అధికారులతో మాట్లాడి విధివిధానాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా ఒక్క ఇందుకూరుపేట మండలంలోనే రూ.2 కోట్ల విలువైన 36 అభివృద్ధి పనులు మంజూరయ్యాయని వివరించారు.

**కార్పొరేట్ సామాజిక బాధ్యతతో గ్రామాభివృద్ధి**

**అభినందనీయం:**
ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, సొంత పేరు కోసమో, అవసరాల కోసమో కాకుండా ఊరి ప్రజలందరి సంక్షేమం కోసం చేసే ఇలాంటి ప్రజాసేవా కార్యక్రమాలు ఎంతో సంతోషాన్నిస్తాయని కొనియాడారు. బిజీఆర్ సంస్థ తమ సీఎస్ఆర్ నిధులు రూ.1.13 కోట్లతో అన్ని వర్గాలకు శ్మశాన వాటికలు నిర్మించి ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రూ.11,000 కోట్లు గ్రామీణాభివృద్ధికి, రూ.11,360 కోట్లు హ్యామ్ కింద పట్టణాభివృద్ధికి కేటాయించారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తూ పాలన అందిస్తోందని ఎంపీ స్పష్టం చేశారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు, ఒకటో తేదీనే పింఛన్ల పంపిణీ, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకాలు ప్రజలందరికీ చేరువయ్యాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు తెలిపారు. ప్రజలకు జరిగిన మంచిని దృష్టిలో ఉంచుకుని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇందుకూరుపేట మండలంతో పాటు కోవూరు నియోజకవర్గంలోని ప్రతి సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం-జనసేన-భాజపా కూటమి నాయకులు, బిజీఆర్ సంస్థ ప్రతినిధులు గునపాటి రమేష్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లిలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

## గ్రామస్థాయి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయండి





**సెప్టెంబర్ 30 జనసముద్రం న్యూస్**

మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి
లక్కిరెడ్డిపల్లె మండలం లోని నలంద హై స్కూల్ నందు బుధవారం ఉదయం 10 గంటల నుండి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు వండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం కార్యకర్తల, నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు కొత్తగా వైఎస్ఆర్సిపి నుంచి వచ్చిన నాయకులను కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానించి రేపు జరగబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ నియమించిన అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలియజేశాడు కార్యకర్తల సమస్యలను నాయకులు ముందుండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించాడు

ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ ఎం డి సేపినాయక్, మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, మాజీ జెడ్పిటిసి అంబాబత్తిన రెడ్డయ్య, లక్కడి పల్లె తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు పూజ, గంగమ్మ దేవస్థానం చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, యనమల విశ్వనాథ్, బాలే రెడ్డయ్య, కొలిమి ఫకీరయ్య, పాల్గొన్నారు.

## 9వ వార్డు లో జరిగిన "ఇంటింటికీ తెలుగుదేశం" కార్యక్రమం

## పాల్గొన్న సాతులూరి కుమార్









**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల, సెప్టెంబర్ 30:** మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 9వ వార్డులో "ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించడంతోపాటు వాటినీ అమలు చేయడంలో సమస్యలు ఏమైనా ఉంటే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్తామని స్పష్టంగా ప్రజలకు తెలియజేయడమైనది. ముఖ్యంగా ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపొందిన తర్వాత డబుల్ ఇంజన్ వేగంతో మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఏ, శంకర్ నాయక్, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు 9వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎంపీపీ, ఎంపీటీసీలకు ఘన సన్మానం



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 30**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలో ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎల్పీఓ పి.ఎస్. కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పి.ఎస్. కుమార్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎంపీపీ, ఎంపీటీసీలు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాప్రతినిధులు వారధిగా నిలిచారని అన్నారు. పదవులు ముగిసినా ప్రజలకు చేసిన సేవలు, అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొంటూ ఎంపీపీ, ఎంపీటీసీలను అభినందించారు.అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలతో పాటు దివంగత జడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు భార్య గంగతల్లిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గతంలో పనిచేసిన ఎంపీడీఓ ఎస్.కె.వి. ప్రసాద్, లాలం సీతయ్య, మండల స్థాయి అధికారులు, 33 పంచాయతీల తాజా మాజీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. ఆత్మీయ వాతావరణంలో కార్యక్రమం ఘనంగా జరిగింది.

## ఐక్యతతో శివాలయ పునర్నిర్మాణం లింగంపేట్‌లో ఆధ్యాత్మిక శోభ



**(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా**

జగిత్యాల పట్టణం లోని 13వ వార్డు లింగంపేట్‌లోని శ్రీ శివాలయం టెంపుల్ మరమ్మత్తు కార్యక్రమాలను బుధవారం వైభవంగా చేపట్టారు.ఆలయ పునరుద్ధరణ పనుల్లో భాగంగా స్థానిక గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొని తమ పవిత్రమైన సేవలను అందించారు.

భక్తులు తమ సొంత ట్రాక్టర్ల ద్వారా ఆలయ ఆవరణకు అవసరమైన మొరం ను ఉచితంగా తరలించి తమ ఉదారతను చాటుకున్నారు.మరోవైపు, జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లింగంపేట్ శ్రీనివాస్ ప్రత్యేక అభ్యర్థన మేరకు కొండ లక్ష్మణ్ సానుకూలంగా స్పందించారు. ఆలయ మరమ్మత్తుల నిమిత్తం తన వంతు సహాయంగా మూడు టిప్పర్ల మొరం లభించేలా తగిన ఏర్పాట్లు చేశారు.ఆధ్యాత్మిక చింతనతో ఆలయ పునర్నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పూనుకోవడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.ఆలయ అభివృద్ధికై నిస్వార్థంగా ముందుకు వచ్చి సహకరించిన గ్రామస్తులకు, ప్రజాప్రతినిధులకు నాయకులకు 13వ వార్డు కౌన్సిలర్ సిరికొండ వరలక్ష్మి-శ్రీనివాస్ దంపతులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ 26 వేలు, జీతం ఇవ్వాలి

**- ఉద్యోగ భద్రత కోసం దశలవారీ పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా చేస్తూ ఉంటాం..??**

**- జాతీయ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు జాయింట్ ఆక్షన్ కమిటీ**

**- గౌరవ వేతనం రూ 5740/-కుటుంబాల గడవక పస్తులతో కాలం ఎల్లపుచ్చుతున్నాము..!!**



**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్**
**సెప్టెంబర్ 30 జనసముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వేకోడూరు మండలంగ్రమీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ. 26 వేలు జీతం చెల్లించాలని అక్రమ తొలగింపులు నివారించి ఉద్యోగ భద్రత కల్పించాలని జాతీయ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. . ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ ( సి ఐ టి యు ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సోమవారం విజయవాడ దుర్గాపురం లో గల సి ఐ టి యు రాష్ట్ర కార్యాలయం లో ఫీల్డ్ అసిస్టెంట్ల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లు గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వాలు జీతాలు పెంచకపోవడంతో కేవలం రూ 5740/- లతో కుటుంబాలు గడవకపస్తులతో కాలంవెల్లబుచ్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు జీతాలు పెంచుతామని హామీలు ఇవ్వడం తప్ప జీతాలు పెంచలేదని ఆయన అన్నారు.. నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్, ధరలతో పాటు కరెంట్ ఛార్జీలు అనేక రెట్లు పెరిగాయి.. గత 2 ఏళ్లుగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పెద్దలు, అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రభుత్వం కనికరించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం రూ. "26 వేలు జీతం".. చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించ కుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే పోరాటాన్ని ఉధృతం చేసేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అక్టోబర్ 5 వ తేదీ లోపు సమస్యలు పరిష్కరించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె పోరాటానికి పూనుకుంటామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఫీల్డ్ అసిస్టెంట్లు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. గౌరీశంకరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి ఫలితంగా దేశంలోనే ఉపాధి హామీ పథకం అమలు లో మన రాష్ట్రానికి ఎన్నోఅవార్డులు వస్తున్నాయని అన్నారు. . ప్రభుత్వాలకు అవార్డులు తీసుకోవడం పైన ఉన్న శ్రద్ధ ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబాలను ఆదుకోవడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.. సమావేశం లో వివిధ సంఘాల నాయకులు ఎం హరనాథ్, ఎం.పోతురాజు, ఏడుకొండలు, ఐ. నాగరాజు, పవన్ కుమార్, మోహన్ దాస్, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

**దశలవారీ కార్యక్రమాలు:-**

సెప్టెంబర్ 30వ తేదీ మండల స్థాయిలో ఎం పి డి ఓ లకు, జిల్లా కలెక్టర్, పిడి కార్మికశాఖ అధికారులకు వినతిపత్రాలు హామీ అందించడం..
అక్టోబర్ 3వ తేదీ ఎమ్మెల్యేలకు రాయబారాలు...
అక్టోబర్ 5 వ తేదీ సి ఆర్ డి ( తాడేపల్లి) కి సామూహిక రాయబారం కార్యక్రమం.. మరియు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం చేయాలి లేని పక్షంలో ఐదో తేదీ తరువాత రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధమని తెలియజేశారు...

## కూటమి ప్రభుత్వ వైఫల్యాలపై 'అడుగు' నినాదంతో వైఎస్ఆర్సీపీ ప్రజా ఉద్యమం



**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**సెప్టెంబర్ 30/ జనసముద్రం న్యూస్ :**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోం దని, ప్రభుత్వ వైఫల్యా లను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రశ్నించేందుకు అక్టోబర్ 5 నుంచి 'అడుగు' నినాదం తో ప్రజా ఉద్యమాన్ని చేపడతామని వైఎస్ఆ ర్సీపీ నాయకులు తెలి పారు.సీతానగరంలో పార్టీ నాయకుడు పెదపాటి రమేష్‌బాబు (డాక్టర్ బాబు) స్వగృహంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయ కుడు చల్లమల సుజీ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలనలో ఇచ్చిన హామీల అమలు పై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లు, ఇళ్లు, మూడు సెంట్ల ఇంటి స్థలం, 18 ఏళ్లకే ఆడబిడ్డ నిధి కింద రూ.1,500, నిరుద్యోగ భృతి రూ.3,000, ఏడాది కి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి హామీ లను ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శిం చారు. అక్టోబర్ 5న మాజీ ఎమ్మెల్యే జక్కం పూడి రాజా ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే 'అడుగు' కార్యక్రమం ద్వారా ప్రభు త్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మండల పార్టీ కో-కన్వీనర్ కరుటూరి హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతాన గరం మండలానికి గుర్తుం డిపోయేలా ఏ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందో చెప్పాలని ప్రశ్నించారు.

సీతానగరంరాజమహేంద్రవరం నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి రూ.14 కోట్లు మంజూరు కావడం, రఘుదేవపు రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి మంజూరు తీసుకురావ డం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కృషి ఫలితమని తెలిపారు. ఆసుపత్రి నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేదో స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పార్టీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు, డివిజన్ ఇన్‌చార్జి ముదునూరి రామకృష్ణరాజు మాట్లాడు తూ సీతానగరం మండ లంలో వరద ముంపునకు గురయ్యే సుమారు 25 వేల ఎకరాల పంటలను రక్షించేందుకు రూ.110 కోట్లతో చేపట్టనున్న తొర్రిగడ్డ రివర్స్ పంపింగ్ స్కీమ్‌కు మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మంజూరు తీసుకొచ్చా రని తెలిపారు. అలాగే తురుగడ్డ వద్ద మురుగు కాలువ అభివృద్ధికి రూ.10 కోట్లు మంజూరు చేయించారని, ఈ పను లపై ప్రస్తుత ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ఆరోపించారు. యూరి యా సకాలంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సర్పంచుల సమాఖ్య మండల అధ్యక్షుడు కాంద్రుపు ముత్యాలు మాట్లాడుతూ జక్కం పూడి రాజా ఎమ్మెల్యేగా ఉన్న ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1,600 కోట్ల నిధులు మంజూరు చేయించి, రూ.1,300 కోట్ల విలువైన పనులు పూర్తి చేయించారని పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి వసతుల కోసం చర్యలు చేపట్టడంతో పాటు సీతానగరంలో ఇండోర్ స్టేడియం నిర్మా ణం వంటి పనులు చేపట్టారని తెలిపారు. మాజీ ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న మాట్లా డుతూ అక్టోబర్ 5న జక్కంపూడి రాజా ఆధ్వ ర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు గౌరవ వేతనాల చెల్లింపు పై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాం డ్ చేశారు. అక్టోబర్ 5న ఎంపీటీసీ,జడ్పీటీసీ, సర్పంచులను సత్కరిం చడంతో పాటు నూతనం గా ఏర్పాటైన పార్టీ అను బంధ విభాగాల బాధ్యత ల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు జక్కంపూ డి రాజా దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. డివిజన్ ఇన్‌చార్జి పిచ్చు కుల విజయ్ మాట్లాడుతూ అక్టోబర్ 5 నుంచి కూటమి ప్రభుత్వ వైఫ ల్యాలపై 'అడుగు' నినా దంతో కార్యక్రమాలు చేప డతామని తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఫీజురీయిం బర్స్‌మెంట్, సంక్షేమ పథకాలకు దూరమైన ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లేలా పోరాటం కొనసా గిస్తామని అన్నారు. అక్టో బర్ 5న నిర్వహించే సభ తో నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి రాజు మాట్లా డుతూ 'అడుగు' నినా దంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజ లకు వివరిస్తూ ప్రశ్నిస్తా మని అన్నారు. నిత్యావ సర వస్తువుల ధరల పెరుగుదల సామాన్యు లపై భారంగా మారిందని, మండలంలో ఇసుక తవ్వ కాలు, రవాణాపై కూడా ప్రభుత్వం దృష్టి సారిం చాలని కోరారు. వైఎస్ఆర్సీపీ రాష్ట్ర వాలంటీర్ విభాగం జాయింట్ సెక్రటరీ పెదపాటి రమేష్‌బాబు (డాక్టర్ బాబు) మాట్లా డుతూ అక్టోబర్ 5న నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు అడబాల చినబాబు, యువజన విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి చేకూరి నాని, వలవల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు..

## మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 30**

: రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లిలో వైకాపాకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి.

ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి డాక్టర్ లక్ష్మీప్రసాద్‌రెడ్డి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమన్వయంతో కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి తెలుగుదేశం పార్టీని మరింత పటిష్టం చేయాలని దిశానిర్దేశం చేశారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా చేరిన వారితో కలిసి పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.



కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్‌మోహన్, మార్కెట్‌యార్డు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్, మాజీ ఎంపీపీలు ఉమాపతి రెడ్డి, అంబాబతిన రెడ్డయ్య , క్లస్టర్ ఇంచార్జ్ జయరాములు, సింగిల్ విండ్ అధ్యక్షులు దేవానంద రెడ్డి, గంగమ్మ తల్లి దేవస్థానంచైర్మన్ సోడి వెంకటేశ్వరయాదవ్,కాంట్రాక్టర్ వెంకటరామరాజు, పాపయ్య, సుధీర్, మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram